సాక్షి 24|7

ప్రకాశం

ఆదివారం 7-1-2018

ముహూర్తం చూసి కాన్పు చేస్తున్నారు. బిడ్డ ఎప్పుడు పుట్టాలో ముందే నిర్ణయిస్తున్నారు. పుట్టిన వేళా విశేషం అన్న మాటకు అర్థమే మార్చేస్తున్నారు. ఎంతయినా కలికాలం కదూ..!



6లో

రంగస్థలం

వారు రంగస్థలంపై నవాబులు.. నిజ జీవితంలో మాత్రం గరీబులు. ఏ పాత్రలోనైనా లీనమై నటించి మెప్పించగల మేటి కళాకారులు. ప్రేక్షకుల కరతాళ ధ్వనులే వారికి అవార్డులు.. ప్రశంసా పత్రాలు. ఒకప్పుడు విశేషమైన గుర్తింపుతో మహారాజుల్లా వెలిగిన వారి జీవితాలు నేడు కళలకు ఆదరణ తగ్గడంతో దుర్భరంగా మారాయి. బతుకుబండి లాగించలేక పేద కళాకారులు అష్టకష్టాలు పడుతున్నారు. దివంగత నేత వైఎస్ హయాంలో కొంత ఆదుకునే ప్రయత్నం జరిగినా ఆ తర్వాత ప్రభుత్వాలు వీరి సంక్షేమాన్ని గాలికొదిలేశాయి.

Sunday Classics



- అంతరించిపోతున్న నాటక కళ
- సమస్యల కొలిమిలో రంగస్థల కళాకారులు
- పూట గడవక అష్టకష్టాలు
- ప్రభుత్వ ప్రోత్సాహం కరువు
- ఆదుకోండి మహాప్రభో అంటూ వినతి

రంగస్థలంపై నవాబులు.. నిజ జీవితంలో గరీబులు

2లో

పంట నష్టం అంచనాలకు జన్మభూమి దెబ్బ

- ఫీల్డ్ విజిట్‌కు బృందాలు వెళ్లలేని దుస్థితి
- జిల్లా కేంద్రానికి అరకొరగా వస్తున్న సమాచారం
- కందుకూరు నుంచి మూడు రోజులుగా రాని పంట నష్టం అంచనాలు
- మార్కాపురం నుంచి అరకొర సమాచారమే
- 10 రోజులైనా పూర్తి సమాచారం వచ్చేది అనుమానమే
- రబీ పంట నష్టం అంచనాలు 30 శాతమే పూర్తి

11లో

రంగస్థలం

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: కదిలేది.. కదలించేది.. పెను నిద్దర వదలించేది. పరిపూర్ణపు బతుకుకు దారులు వేసేది నాటకం. పౌరాణిక నాటకాలకు ఒకప్పుడు కేంద్ర బిందువు ప్రకాశం జిల్లా ఉమ్మడి రాష్ట్రంలో ఎనలేని కీర్తినార్జించిన హరిశ్చంద్ర, కృష్ణుడు పాత్రధారులు బండారు రామారావు, డీవీ సుబ్బారావు, చీరాల బాల కృష్ణశాస్త్రి, చెంచురామయ్య, దేవకి బాలకృష్ణమూర్తి, అద్దంకి మాణిక్యాలరావు, మిరియాల వెంకటేశ్వర్లు, కేవీ కొండలరావు, తాటికొండ రాఘవులు, మల్కారెడ్డి, టి.హేమలత, పి.మల్లేశ్వరీ, నాట్యావధాని ధారా రామ నాథశాస్త్రి, చీమకుర్తి నాగేశ్వరరావు, అద్దంకి మాణిక్యా లరావు తదితర కళాకారులు ఈ జిల్లాకు చెందిన వారే. అదంకి, దర్శి, చీమకుర్తి, ఒంగోలు, కనిగిరి తదితర ప్రాంతాల్లో వీరు జన్మించి జిల్లాకు ఎనలేని కీర్తి ప్రతిష్ట లు తీసుకువచ్చారు. ఇప్పటికీ జిల్లాలో వారి వారసు లుగా వందలాది మంది కళాకారులున్నారు.

సినిమాల రాకతో ..

నేడు సినిమాలు, టీవీలు, సీరియళ్లు, సెల్ కల్చర్, నెట్ కల్చర్‌వంటి వాటి మూలంగా సంప్రదాయ నాటకాలకు దాదాపుగా కాలం చెల్లింది. ఉన్న కళాకారులకు పని లేక పోవడం, ఆదరణ కరువు కావడంతో యువతరం నాటకరంగంలోకి రావడానికి అంతగా ఇష్టపడడం లేదు. వేరే ఉద్యోగాల వల్ల వచ్చే ఆదాయం, గౌరవం, అవకాశాలు నాటకరంగం వల్ల లేకపోవడం, ప్రజాదర ణ, పాలకుల ప్రోత్సాహం కొరవడడం మూలంగా నాటకరంగంలోకి వచ్చేవారి సంఖ్య బాగా తగ్గింది.



హార్మోనిస్టు వద్ద పౌరాణిక పద్యాలు ప్రాక్టీసు చేస్తున్న రంగస్థల కళాకారులు

రంగస్థల కళాకారులలో ఏ కొద్దిమందో 'క్లిక్' అయ్యి పేరుతోపాటు డబ్బులు కూడా సంపాదిస్తున్నారు. మిగిలిన వారి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుంది. పూట గడవడమే కష్టంగా మారింది.

ప్రోత్సాహకాలేవీ..

నాటకరంగాన్నే వృత్తిగా, జీవితంగా భావించి బతుకీడ్చే కళాకారులకు ప్రభుత్వపరమైన ప్రోత్సాహం లభించడం లేదు. ప్రధానంగా వృద్ధ కళాకారులకు పెన్షన్లు, ఇళ్లస్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని, ఆర్టీసీ బస్సు ఛార్జీలలో రాయితీ ఇవ్వాలని కళాకారులు కోరుతున్నారు. దేవాదాయ శాఖతోపాటు ప్రభుత్వ విభాగాలు నిర్వహించే కార్యక్రమాలలో వృత్తి కళాకారు లతోపాటు ఔత్సాహిక కళాకారులకు అవకాశాలు కల్పించాలని, పౌరాణిక నాటక ప్రదర్శనల కోసం ఆర్థికపరమైన ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందచేయా లని వారు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కేంద్రంతోపాటు మండల కేంద్రాలలో సైతం నాటక ప్రదర్శన శాలలు, ఆడిటోరియాలు నిర్మించాలని వారు కోరుతున్నారు.

కళాకారులకు వైఎస్ వెన్నుదన్ను..

కళాకారుల సమస్యలను పరిష్కరించేందుకు నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి చేశారు. అంత కుముందు 500 ఉన్న పెన్షన్‌ను రూ.1,000కి పెంచారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4890 మంది, జిల్లాలో 344 మంది వృద్ధ కళాకారుల పెన్షన్‌ను పొందుతున్నారు. ప్రస్తుతం నెలకు రూ.1500 చెల్లిస్తున్నారు. దీనిని 5వే లకు పెంచాలని కళాకారులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో మరో వెయ్యి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

జిల్లా సాంస్కృతిక మండలిలో అర్హులైన కళాకారు లకు అవకాశం కల్పించాలి. కళాకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి. యువత కళారంగంలోకి రావాలంటే విద్యాసంస్థలలో వార్షికోత్సవాలు జరపడం అవసరం. టి.కృష్ణ, మాదాల రంగారావు, గిరిబాబు, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, మిశ్రో, చాట్ల శ్రీరాములు తదితరులు నాటకరంగంలోకి రావడానికి వారు విద్యన భ్యసించిన కళాశాలల నేపథ్యమే కారణం.

స్పష్టమైన సాంస్కృతిక విధానం లేకపోవడం శాపం...

పాలకులకు స్పష్టమైన సాంస్కృతిక విధానం లేకపోవడమే కళారంగం, కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రధాన కారణం. కళలు, సాహిత్యం సమాజానికి ప్రాణవాయువుల్లాం టివి. వాటిని తప్పక పోషించాలి. ఆధునిక మార్పులతోపాటు పాలకుల నిర్లక్ష్య వైఖరితో ఇప్పటికే చాలా జానపద కళారూ పాలు అంతరించాయి. సినిమాలు ఆధునిక నాటకాలను దెబ్బతీస్తున్నాయి. పూర్వం పౌరాణిక పద్య నాటకాలను, రక్తక న్నీరు వంటి సాంఘిక నాటకాలను టిక్కెట్లు కొని మరీ చూసేవారు. జిల్లా కేంద్రంలో అన్ని సౌకర్యాలున్న ఆడిటో రియం నిర్మించడంతోపాటు మండల కేంద్రాలలో ఓపెన్ ఎయిర్ థియేటర్లను ఏర్పాటు చేయాలి.

– ***నల్లూరి వెంకటేశ్వర్లు***, గౌరవాధ్యక్షుడు, ఏపీ ప్రజా నాట్యమండలి, ఒంగోలు

కళాకారుల కాలనీ ఏర్పాటు చేయాలి..



ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి. ఆర్టీసీ బస్సు చార్జీల్లో రాయితీ కల్పించాలి. ఎన్‌టీఆర్ కళాక్షే త్రం నాటక ప్రదర్శనలో అనుకూలంగా మార్పులు చేయాలి. కొప్పోలులో నిర్మించ తల పెట్టిన శిల్పారామాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జరిగే తిరునాళ్లు, జాతరలు, బ్రహ్మోత్సవాలు వంటి వాటిలో పద్య నాటకాలకు ప్రదర్శన అవకాశాన్ని కల్పించాలి.

– ***వాకా సంజీవరెడ్డి***, సాయి సరస్వతీ నాట్యమండలి, ఒంగోలు

కళాకారులను ఆదుకోవాలి



కళారంగాన్ని బతుకుదెరువుగా భావించి జీవించే వారు అనేక మంది ఉన్నారు. నాటక రంగం మూలంగా బతుకు సాగక కూలీ పనులతో పొట్టపోసు కునే కళాకారులు కూడా ఉన్నారు. నాటకరంగం మీది ఆశే వారిని ముందుకు నడిపిస్తోంది. ప్రభుత్వం కళాకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలి. వారికి ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలి.

– ***కె.రామారావు***, ఒంగోలు

భుక్తి గడవటమే కష్టమైంది.



ఈయన ఒంగోలు వాసి మిడ సల వెంకటేశ్వర్లు. పేరెన్నిక గన్న హార్మోనిస్టు. 45 ఏళ్లుగా ఇదే వృత్తిని నమ్ముకున్నాడు. ప్రస్తుతం దేవుడు చెరువులో ఔత్సాహికులకు హార్మోనియంపై పద్యాలు నేర్పుతూ పొట్ట పోసుకుంటున్నారు. కూలీ పను లు సైతం చేస్తున్నాడు. ఒకప్పుడు పౌరాణిక నాటకాలకు హార్మోనిస్టుగా పనిచేస్తూ క్షణం తీరిక లేకుండా గడిపిన వృత్తి కళాకారుడు. ఆయనకు ఇవాళ భుక్తి గడవడమే గగనంగా మారింది.

నాటక ప్రదర్శనశాలలు అవసరం..



నాటకరంగం విక సించాలంటే నాటక ప్రదర్శ నలకు రిహార్సల్స్‌కు అను కూలమైన వేదికలుండాలి. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో కూడా ఆడిటోరియంలు లేక పోవడంతో కళాకారులకు రిహార్సల్స్‌కు అవ కాశం ఉండటం లేదు. ప్రభుత్వం కళాకారుల సమస్యలను పరిష్కరించటంతో పాటు ఆడిటో రియంల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి.

– ***జంపాల వెంకయ్య***, ఒంగోలు

నాటకం జనరంజకం కావాలి..



నాటకరంగం పట్ల యువతరం ఉత్సాహం చూపడం లేదు. కొత్తదనంతో కూడిన నాటకాలు రావాలి. జనరంజకమైన నాటక ప్రదర్శనలు పెరిగితే ప్రజాదరణ కూడా పెరుగుతుంది. వర్తమాన సామా జిక పరిస్థితులు, అంశాలపై కళాకారులు దృష్టి సారించి ప్రేక్ష కులను రప్పించగలిగే విధంగా వినూత్న నాటక ప్రదర్శనలకు శ్రీకారం చుట్టాలి. నాటకరంగాన్నే బతుకుదెరువుగా నమ్ము కున్న వారికి బతుకు గడిచేలా చూడాలి. కేవలం ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌తోనే కళాకారుల బతుకుబండి సాగదు.

– ***చిట్టా శివప్రసాద్***, శ్రీ కళాప్రకాశం, ఒంగోలు

27న జిల్లాలో హైకోర్టు చీఫ్ జస్టిస్ పర్యటన

ఒంగోలు సెంట్రల్: జిల్లాలో మహిళల అక్రమ రవాణాను అరికట్టే విషయమై ఈ నెల 27న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంజీ ప్రియ దర్శిని చెప్పారు. జిల్లా కలెక్టర్ చాంబర్‌లో రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ రమేష్ రంగనాథన్ 27న పర్యటన సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలపై అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్, ఎస్పీలను కోరారు. జిల్లాలోని చీరాల, మేదరమెట్ల, ఉలవపాడు, మార్టూరుల లో మహిళల అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తించామని, ఆయా క్లస్టర్ గ్రామాల్లో బాధితులకు ప్రభుత్వం తరుపున పునరావాసంపై చర్చిస్తామన్నారు. కలెక్టర్ మాట్లా డుతూ చీరాలలో హైకోర్టు చీప్ జస్టిస్ నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. డీఆర్‌డీఏ, ఎస్సీ.ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు, మహిళా శిశు సంక్షేమశాఖలు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, పోలీసు శాఖలతో ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేసేందుకు చీరాల మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.రాజావెంక టాద్రి, డీఆర్వో ఎన్.ప్రభాకరరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి జి.మల్లి కార్జున్, చీరాల డీఎస్పీ ప్రేమకాజల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసులకు ఐపీఎస్ అవార్డులు

- రాష్ట్రంలో మూడో స్థానం దక్కించుకున్న ప్రకాశం జిల్లా
- చీరాల రూరల్ పోలీసుల అరుదైన ఘనత

ఒంగోలు క్రైం:

రాష్ట్ర స్థాయి పోలీసు విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచిన పోలీసులకిచ్చే ఇంప్రెసివ్ పబ్లిక్ సర్వీస్ (ఐపీఎస్) అవార్డు ప్రకాశం జిల్లా పోలీసులకు దక్కింది. రాష్ట్ర స్థాయిలో ఇచ్చే ఈ అవార్డుకు ప్రకాశం జిల్లా పోలీసులు మూడో స్థానం దక్కించుకున్నారు. ఈ అరుదైన అవార్డు చీరాల రూరల్ పోలీసుస్టేషన్ పోలీసులు వశం చేసుకున్నారు. 2017 డిసెంబర్ నెలకు ఎంపిక చేసిన ఈ ఐపీఎస్ అవార్డులో మొదటి, రెండవ స్థానాలను గుంటూరు రూరల్ జిల్లా పోలీసులు దక్కించుకున్నారు. ఇక మూడో స్థానంలో నిలిచిన ప్రకాశం జిల్లా పోలీసుల్లో ఆ ఘనతను చీరాల రూరల్ పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన


కానిస్టేబుల్ చంద్రపాల్


హోంగార్డు ప్రసాద్

ఇరువురికి దక్కింది. వారిలో ఒకరు కానిస్టేబుల్ ఇ.చంద్రపాల్ (పీసీ–3951) కాగా, రెండో వారు హోంగార్డు ఎ.ప్రసాద్ (హెచ్‌జీ–205)లను వరించింది.

2017 డిసెంబర్ 3న కొందరు యాత్రికులు వేటపాలెం మండలం రామాపురం సముద్ర తీరానికి వచ్చారు. సముద్రంలో స్నానం చేస్తుండగా ఒక్కసారిగా పెద్ద ఎత్తున అలలు సముద్ర తీరాన్ని తాకాయి. ఈ సందర్భంగా సముద్రంలో మునుగుతున్న ఇరువురు ఆ అలల ఉధృతికి లోనికి వెళ్లిపోయారు. ఇది గమనించిన కానిస్టేబుల్ చంద్రపాల్, హోంగార్డు ఎ.ప్రసాద్‌లు ఒక్క ఉదుటున సముద్రం అలల్లోకి దూకేశారు. అలల్లో ఉక్కిరిబిక్కిరై ఊపిరాడని స్థితిలో ఉన్న ఆ ఇరువురిని అతి కష్టం మీద, ప్రాణాలకు తెగించి కాపాడారు. అనంతరం ప్రథమ చికిత్సలో భాగంగా వారు తాగిన సముద్రపు నీటిని కక్కించారు. ఆ తర్వాత వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి చికిత్స నిమిత్తం సమీపంలోని వైద్యశాలకు తరలించారు. దీంతో వారిరువురు ప్రాణాలతో బయటపడగలిగారు. కానిస్టేబుల్, హోంగార్డుల సాహసోపేత తెగింపును రాష్ట్ర పోలీస్ డీజీపీతో కూడిన ఐపీఎస్‌కు ఎంపిక చేసే కమిటీ గుర్తించింది. ఈ సందర్భంగా వీరిద్దరికి రాష్ట్రంలోనే ఐపీఎస్ అవార్డు విభాగంలో మూడో స్థానాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.సత్య ఏసుబాబు కానిస్టేబుల్ చంద్రపాల్, హోంగార్డు ఎ.ప్రసాద్‌లను ప్రత్యేకంగా అభినందించారు. చీరాల రూరల్ సీఐ భక్తవత్సలరెడ్డిని కూడా అభినందించారు.

కాలేజీ బస్సు బోల్తా

- ముగ్గురు విద్యార్థులకు గాయాలు
- తప్పిన పెను ప్రమాదం
- ఉప్పుగుండూరు వద్ద ఘటన..


బోల్తా పడిన కాలేజీ బస్సు


క్షేమంగా బయట పడిన విద్యార్థినులు

నాగులుప్పలపాడు: కాలేజీ బస్సు అదుపు తప్పి బోల్తా పడటంతో ముగ్గురు స్వల్ప విద్యార్థులు గాయపడి పెనుప్రమాదం తప్పింది. ఈ సంఘటన శనివారం ఉదయం ఉప్పుగుండూరు సమీపంలో జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, ఎస్ఐ అజయ్‌బాబు కథనం ప్రకారం.. ఒంగోలు ఎస్ఎస్ఎన్ డిగ్రీ కాలేజీకి చెందిన బస్సు విద్యార్థులను ఎక్కించుకుని దుద్దుకూరు నుంచి ఉప్పుగుండూరు మీదగా నాగులుప్పలపాడు వైపు వస్తోంది. 216 జాతీయ రహదారి పనులు జరుగుతుండటంతో రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. బస్సు ఉప్పుగుండూరు దాటిన వెంటనే రోడ్డు మార్జిన్‌లో తిరగబడింది. బస్సులో సుమారు 35 మంది విద్యార్థులు ఉండగా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. విద్యార్థులు కేకలేశారు. రహదారి రక్షక్ సిబ్బంది, ఎస్ఐ అక్కడకు వచ్చి బస్సు అద్దాలు పగులగొట్టి విద్యార్థులను బయటకు తీశారు. వీరిలో డిగ్రీ చదువుతున్న రమ్య, ఇంటర్ చదువుతున్న సాయి అనే విద్యార్థినులకు గాయాలు కాకున్నా బస్సు పూర్తిగా తిరగబడటంతో నడుములు ఒత్తుకుపోయాయి. వారిని చికిత్స కోసం రిమ్స్‌కు తీసుకెళ్లారు. సుస్మిత అనే విద్యార్థినికి ఉప్పుగుండూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స చేయించారు. నడుములు నొప్పులు ఎక్కువగా ఉండటంతో తల్లిదండ్రులు ఒంగోలు తీసుకెళ్లారు. సంఘటన స్థలాన్ని బ్రేక్ ఇన్‌స్పెక్టర్ గోపీనాయక్ పరిశీలించారు.

వీఆర్‌లో ఉన్న కానిస్టేబుళ్లకు పోస్టింగ్‌లు

ఒంగోలు క్రైం:

ఒంగోలు పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో వెకెన్సీ రిజర్వు (వీఆర్)లో ఉన్న 18 మంది పోలీసులకు ఎస్పీ బి. సత్య ఏసుబాబు శనివారం రాత్రి పోస్టింగ్ లిచ్చారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. వీరితో పాటు మిగిలిన కానిస్టేబుళ్లకు కూడా కౌన్సెలింగ్ నిర్వహించి ఆయా పోలీసుస్టేషన్లలో ఖాళీల ఆధారంగా కోరుకున్న చోట నియమించారు. విధులు పక్కాగా నిర్వహించాలని కానిస్టేబుళ్లకు ఎస్పీ సూచించారు. కౌన్సెలింగ్‌లో ఏఎస్పీ ఏబీటీఎస్ ఉదయరాణి, ఎస్పీ సీసీ ఎస్కే సంధానీబాషా, ఏ–1 క్లర్క్ ఐ.శివకుమార్, ఏ–2 క్లర్క్ సత్యవాణి పాల్గొన్నారు.


కానిస్టేబుళ్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఎస్పీ

ఎస్‌ఐను సస్పెండ్ చేయాలంటూ ధర్నా


ధర్నా చేస్తున్న మన్నేటికోట వాసులు

ఉలవపాడు: మండలంలోని మన్నేటికోటకు చెందిన ఆటో ఫైనాన్స్ నడిపే బుర్రా ప్రభాకర్‌ను ఎస్ఐ కొట్టి అవమానించడంతో శుక్రవారం రాత్రి అతడు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. మన్నేటికోట గ్రామానికి చెందిన అతడి బంధువులు, గ్రామస్తులు శనివారం ఉలవపాడు వచ్చి అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఇరువైపులా ట్రాఫిక్‌ను నిలిపేశారు. ప్రభాకర్‌ను కొట్టి అవమానించిన ఎస్ఐ వైవీ రమణయ్యను వెంటనే సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు. కందుకూరు సీఐ నరసింహారావు సంఘటన స్థలానికి వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. రోడ్డుపై ధర్నాలు చేయరాదని, వెంటనే వెళ్లిపోవాలని కోరారు. ప్రభాకర్‌ను దారుణంగా కొట్టి అవమానించిన ఎస్ఐను సస్పెండ్ చేస్తేనే లేస్తామని తేల్చి చెప్పారు. పూర్తి స్థాయిలో విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

హడావుడిగా కేసు

నగదు విషయంలో ఆటో ఫైనాన్స్ నడుపుతున్న ప్రభాకర్‌తో తనకు వివాదం ఉందని ఆత్మకూరు గ్రామానికి చెందిన నిరంజన్ శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 10 వేల రూపాయలు ఇవ్వాలని గొడవ చేయడంతో పాటు కులం పేరుతో దూషించాడని అతడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ప్రభాకర్‌ను స్టేషన్‌కు పిలిపించడంతో వివాదం జరిగింది. ఎప్పుడైతే ప్రభాకర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడో వెంటనే పోలీసులు మేల్కొన్నారు. నిరంజన్ ఫిర్యాదు మేరకు ప్రభాకర్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఒంగోలు నుంచి ప్రభాకర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ వచ్చింది. ఎస్ఐ కొట్టడంతో తాను పురుగమందు తాగినట్లు పేర్కొన్నాడు. ఓ వైపు ధర్నాలు, మరో వైపు రాజకీయాలతో ఈ కేసు ఏ వైపు మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

ట్రాక్టర్ ప్రమాదాలు నివారించాలి

- డ్రైవర్ల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం
- ట్రక్కులకు కూడా స్టిక్కరింగ్ వేయించుకోవాలి
- ట్రాక్టర్ల యజమానులకు ఎస్పీ సత్య ఏసుబాబు సూచన


అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ సత్య ఏసుబాబు

ఒంగోలు క్రైం:

జిల్లా వ్యాప్తంగా ట్రాక్టర్ ప్రమాదాలు నియంత్రించాల్సిన అవసరం ఉందని ఎస్పీ బి.సత్య ఏసుబాబు చెప్పారు. పోలీసు, రవాణా, నేషనల్ హైవే–16 శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ల అవగాహన సదస్సుకు ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక మంగమ్మ కాలేజీ ప్రాంగణంలో రేడియం స్టిక్కర్లు, వాటి ప్రయోజనాల గురించి ట్రాక్టర్ల యజమానులు, వాటి డ్రైవర్లకు వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ రహదారి భద్రతలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో 2016 కంటే 2017లో రోడ్డు ప్రమాద మరణాలు తగ్గాయని చెప్పారు. మరణాలు తగ్గినా ఇంకా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2017లో ట్రాక్టర్ల వల్ల 67 మంది చనిపోయారని వివరించారు. ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్లు కచ్చితంగా ట్రక్కులకు అంటించాలని పేర్కొన్నారు. రేడియం స్టిక్కర్లు వినియోగిస్తే లైట్ల వెలుతురుకు ముందు వెళ్తున్న వాహనాలను గుర్తించటం సులభంగా ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలోనూ ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ వివరించారు. జేసీ నాగలక్ష్మి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు నెలలో ప్రతి మంగళవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో ట్రాక్టర్లు డోర్‌లు తీసుకొని వెళ్తుంటారని, స్టిక్కర్లు అంటించుకుంటే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సీహెచ్‌వీకే సుబ్బారావు మాట్లాడుతూ రహదారులు, గ్రామాల్లో ట్రాక్టర్లు డోర్‌లు తీసుకొని ప్రయాణిస్తుంటారని, అలా చేయడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని వివరించారు. ట్రాక్టర్ ఇంజిన్, ట్రక్కుకు మధ్యలో ఉన్న చింతకాయ అరిగిపోవడంతో తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ట్రక్కులకు కూడా లైసెన్స్ ఉంటుందని చెప్పారు. అనంతరం ఎస్పీతో పాటు అధికారులు ట్రాక్టర్లకు స్టిక్కర్లు అంటించారు. ప్రమాదాల నివారణకు పాటు పడతామని అధికారులతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఫ్యూజన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నిర్వాహకుడు సాధినేని సురేష్ నగరంలోని ట్రాఫిక్ కోసం 50 స్టాండ్‌లు విరాళంగా పోలీసు శాఖకు అందజేశారు. ఒంగోలు డీఎస్పీ బి.శ్రీనివాసరావు, ట్రాఫిక్ డీఎస్పీ కె.వేణుగోపాల్, ఎస్సీ,ఎస్టీ సెల్ డీఎస్పీ జె.రాంబాబు, బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు రాములు, మధుసూదనరావు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

ఒంగోలు నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసుల వివరాలు...

సర్వీస్ నంబర్	డిపో	బస్సు	నుంచి	వరకు	సమయం
5071	నెల్లూరు–1	సూపర్‌లగ్జరీ	చెన్నై	హైదరాబాదు	01.30
5051	నెల్లూరు–1	సూపర్‌లగ్జరీ	చెన్నై	హైదరాబాదు	02.30
5913	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	కూకట్‌పల్లి	08.30
5909	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	జూబ్లీబస్‌స్టేషన్	9.15
5775	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	కూకట్‌పల్లి	10.00
5316	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	ఎంజీబీఎస్	17.00
5773	రాపూరు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	సంగారెడ్డి	19.00
5868	ఒంగోలు	డీలక్స్	ఒంగోలు	బీహెచ్‌ఈఎల్	19.45
5905	కందుకూరు	డీలక్స్	కందుకూరు	సంగారెడ్డి	20.15
5055	నెల్లూరు–1	సూపర్‌లగ్జరీ	నెల్లూరు	హనుమకొండ	20.30
5925	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	బీహెచ్‌ఇఎల్	20.30
5901	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	బీహెచ్‌ఇఎల్	21.00
5053	నెల్లూరు–1	సూపర్‌లగ్జరీ	తిరుపతి	బీహెచ్‌ఇఎల్	21.00
5915	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	బీహెచ్‌ఇఎల్	21.15
5860	కందుకూరు	డీలక్స్	గుడ్లూరు	బీహెచ్‌ఈఎల్	21.15
5979	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	కూకట్‌పల్లి	21.30
5862	కందుకూరు	ఎక్స్‌ప్రెస్	పెదపవని	బీహెచ్‌ఇఎల్	21.40
5927	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	నేరేడుమిట్ట	21.45
5057	నెల్లూరు 1	సూపర్‌లగ్జరీ	నెల్లూరు	బీహెచ్‌ఇఎల్	21.45
5987	అద్దంకి	సూపర్‌లగ్జరీ	అద్దంకి	ఏఎస్‌ఆర్ నగర్	22.00
5981	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	కూకట్‌పల్లి	22.00
5869	కందుకూరు	సూపర్‌లగ్జరి	కొండాపురం	జీడిమెట్ల	22.00
5067	రాపూరు	సూపర్‌లగ్జరీ	రాపూరు	బీహెచ్‌ఈఎల్	22.00
5858	కందుకూరు	సూపర్‌లగ్జరీ	గుడ్లూరు	నేరేడుమిట్ట	22.15
5993	కందుకూరు	సూపర్‌లగ్జరి	గుడ్లూరు	బీహెచ్‌ఈఎల్	22.15
48306	కందుకూరు	వెన్నెల	కందుకూరు	బీహెచ్‌ఈఎల్	22.45
48603	ఒంగోలు	ఇంద్ర	ఒంగోలు	బిహెచ్‌ఈఎల్	22.30
5907	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	జూబ్లీ బస్‌స్టేషన్	22.30
5921	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	కామేపల్లి	బీహెచ్‌ఈఎల్	22.45
48600	ఒంగోలు	ఇంద్ర	ఒంగోలు	బీహెచ్‌ఈఎల్	23.00
5875	కందుకూరు	సూపర్‌లగ్జరి	కొండాపురం	బీహెచ్‌ఈఎల్	23.00
5262	వాకాడు	సూపర్‌లగ్జరి	వాకాడు	బీహెచ్‌ఈఎల్	23.00
5856	కందుకూరు	సూపర్‌లగ్జరి	కందుకూరు	బీహెచ్‌ఈఎల్	23.10
5903	కందుకూరు	గరుడ	కందుకూరు	బీహెచ్‌ఈఎల్	23.30
5063	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	తిరుపతి	బీహెచ్‌ఈఎల్	23.30
5059	నెల్లూరు 1	ఇంద్ర	నెల్లూరు	బీహెచ్‌ఈఎల్	23.45
5291	సూళ్లూరుపేట	సూపర్‌లగ్జరీ	శ్రీహరికోట	బిహెచ్‌ఈఎల్	23.58
5150	వెంకటగిరి	సూపర్‌లగ్జరి	వెంకటగిరి	ఎంజీబీఎస్	23.58
5019	నెల్లూరు–1	గరుడ	చెన్నై	బీహెచ్‌ఈఎల్	23.59
బెంగళూరుకు...					
2637	కాకినాడ	గరుడ ప్లస్	కాకినాడ	బెంగళూరు	1.00
3758	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	బెంగళూరు	9.30
3764	ఆటోనగర్	సూపర్‌లగ్జరీ	ఆటోనగర్	బెంగళూరు	14.30
5844	చీరాల	డీలక్స్	చీరాల	బెంగళూరు	15.00
3878	విజయవాడ	సూపర్‌లగ్జరి	విజయవాడ	బెంగళూరు	15.35
3704	మచిలీపట్నం	సూపర్‌లగ్జరి	మచిలీపట్నం	బెంగళూరు	16.40
5995	అద్దంకి	సూపర్‌లగ్జరి	అద్దంకి	బెంగళూరు	18.00
3723	గుడివాడ	సూపర్‌లగ్జరి	గుడివాడ	బెంగళూరు	17.30
4567	చిలకలూరిపేట	సూపర్‌లగ్జరి	గుంటూరు	బెంగళూరు (కెఎంపిజి)	18.20
4505	నర్సరావుపేట	సూపర్‌లగ్జరి	నర్సరావుపేట	బెంగళూరు	18.30
3959	గుడివాడ	సూపర్‌లగ్జరి	గుడివాడ	బెంగళూరు	18.30
4365	తెనాలి	ఇంద్ర	తెనాలి	బెంగళూరు	19.00
4118	గుంటూరు 1	సూపర్‌లగ్జరి	గుంటూరు 1	బెంగళూరు (మెజిస్టిక్)	19.15
5848	చీరాల	సూపర్‌లగ్జరి	చీరాల	బెంగళూరు	19.30
4021	నూజివీడు	సూపర్‌లగ్జరి	నూజివీడు	బెంగళూరు	19.45
3872	విజయవాడ	గరుడ	విజయవాడ	బెంగళూరు (ఈసిటి)	
20.15					
5935	ఒంగోలు	గరుడ	ఒంగోలు	బెంగళూరు	20.30
4357	తెనాలి	సూపర్‌లగ్జరి	తెనాలి	బెంగళూరు	20.45
3874	విజయవాడ	గరుడ	విజయవాడ	బెంగళూరు	21.16
4019	నూజివీడు	సూపర్‌లగ్జరి	నూజివీడు	బెంగళూరు	21.15
4109	గుంటూరు 1	గరుడ ప్లస్	గుంటూరు 1	బెంగళూరు	21.40
	కెఎస్‌ఆర్‌టీసీ	ఐరావత్	విజయవాడ	బెంగళూరు	21.50
2635	కాకినాడ	గరుడ	కాకినాడ	బెంగళూరు	22.15
చెన్నైకి...					
3872	విజయవాడ	గరుడ	విజయవాడ	చెన్నై	0.45
3475	విశాఖపట్నం	గరుడ	విశాఖపట్నం	చెన్నై	1.30
48608	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	చెన్నై	09.15
3727	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	చెన్నై	11.15
5032	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	విజయవాడ	చెన్నై	20.20
5989	అద్దంకి	సూపర్‌లగ్జరి	అద్దంకి	చెన్నై	21.00
48605	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	చెన్నై	22.30
4104	గుంటూరు	సూపర్‌లగ్జరి	గుంటూరు	చెన్నై	22.45
4060	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	చెన్నై	23.15
9211	గిద్దలూరు	సూపర్‌లగ్జరి	గిద్దలూరు	చెన్నై	23.35
35115	విజయవాడ	గరుడ	విజయవాడ	చెన్నై	23.45
3473	విశాఖపట్నం	గరుడ	విశాఖపట్నం	చెన్నై	23.55
విశాఖపట్నంకు...					
2925	శ్రీకాకుళం	సూపర్‌లగ్జరి	ఒంగోలు	శ్రీకాకుళం	14.30
9200	కనిగిరి	సూపర్‌లగ్జరి	పామూరు	విశాఖపట్నం	18.30
5021	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	నెల్లూరు	విశాఖపట్నం	19.30
5864	కందుకూరు	సూపర్‌లగ్జరి	కందుకూరు	విశాఖపట్నం	20.15
3474	విశాఖపట్నం	గరుడ	చెన్నై	విశాఖపట్నం	21.00
3482	మధురవాడ	సూపర్‌లగ్జరి	తిరుపతి	విశాఖపట్నం	21.00
5047	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	నెల్లూరు	విశాఖపట్నం	22.00
3476	విశాఖపట్నం	గరుడ	చెన్నై	విశాఖపట్నం	22.45
కడపకు...					
6058	విజయవాడ	ఇంద్ర	విజయవాడ	కడప	0.45
6054	కడప	సూపర్‌లగ్జరి	విజయవాడ	కడప	1.15
2713	కాకినాడ	సూపర్‌లగ్జరి	కాకినాడ	కడప	1.45
5844	చీరాల	డీలక్స్	చీరాల	బెంగుళూరు	15.00
50015	విజయవాడ	ఇంద్ర	విజయవాడ	కడప	22.30
6056	కడప	సూపర్‌లగ్జరి	విజయవాడ	కడప	22.45
6060	కడప	సూపర్‌లగ్జరి	విజయవాడ	కడప	23.30
కర్నూలుకు...					
	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	6.00
	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	6.45
	కర్నూలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	కర్నూలు	7.30
	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	14.00
95836	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	20.30
51121	కర్నూలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	కర్నూలు	21.00
6400	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	22.00
5854	చీరాల	సూపర్‌లగ్జరి	చీరాల	షాపూర్	16.45

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్



హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

ప్రకాశం వాతావరణం

గరిష్టం : 30.6° | కనిష్టం : 20.1°



నేడు : స్వల్పంగా చలిగాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఆహ్లాదకరమైన ఉదయం. గరిష్టం 31 డిగ్రీలు, కనిష్టం 20 డిగ్రీలు.



రేపు : గాలులు వీయవచ్చు. ఆహ్లాదకరమైన ఉదయం. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్టం 31 డిగ్రీలు, కనిష్టం 21 డిగ్రీలు.



మంగళవారం : చిరుగాలులు వీయవచ్చు. ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్టం 31 డిగ్రీలు, కనిష్టం 21 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908



సభలను సద్వినియోగం చేసుకోండి

ప్రత్యేకాధికారి అన్నపూర్ణ



జన్మభూమి గ్రామ సభలో మాట్లాడుతున్న అన్నపూర్ణ



జన్మభూమి సభలో పాల్గొన్న అధికారులు

రాజుపాలెం (కొత్తపట్నం): జన్మభూమి–మా ఊరు గ్రామసభల్లో అర్జీలు అందజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, మెప్మా పీడీ అన్నపూర్ణ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మన్నెం బ్రహ్మయ్య అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామంలోనే సమస్యలను పరిష్కరించుకునేందుకు సభలు ఉపయోగపడతాయన్నారు. ప్రతి గ్రామంలో రెండేళ్ల ప్రణాళిక తయారు చేసి గ్రామాల వారీగా అభివృద్ధి చేస్తామన్నారు. మత్స్యశాఖ ఏడీ, మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రూ.10 వేలు ఆదాయం వచ్చేలా మత్స్యశాఖ నుంచి చేప పిల్లలను రాయితీపై సరఫరా చేస్తామన్నారు. చేపల పెంపకానికి రూ.లక్షల రూపాయల రాయితీ ఇస్తున్నామన్నారు. పశుసంవర్ధక శాఖ డాక్టర్ మాధవి మాట్లాడుతూ నట్టల నివారణ మందుల వాడటం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. క్షీరసాగరం, సునందిని, మనకోడి, ఊరూరు పశుక్షేత్రాలు పథకాలు గురించి వివరించారు. ఈఓఆర్డీ పి.అజిత, పీఆర్ జేఈ శివరామ్‌కృష్ణ, ఏఓ ఎస్ సుచరిత, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి కాలేషా, విద్యుత్ ఏఈ సురేష్, ఏపీఎం ఎల్ కోటేశ్వరరావు, ఏపీఓ దాస్, హౌసింగ్ ఏఈ సూర్యభగవాన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుభాషిణి, ఆయూష్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి, ఉద్యానవన శాఖ అనిల్, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి విజయ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు అర్బన్: ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయడమే జన్మభూమి మా ఊరు లక్ష్యమని జన్మభూమి ప్రత్యేకాధికారి చల్లా విజయ్‌మోహన్ అన్నారు. నగరపాలక పరిధిలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక పీవీఆర్ బాలుర పాఠశాలలో జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు, పింఛన్లు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందించడంతో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రజల ముందుకు వచ్చి నేరుగా సమస్యలపై సమాధానం చెప్పే అవకాశం సభల్లో ఉందన్నారు. నగరపాలక కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ అన్నపూర్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. భాగ్యనగర్, అంబేద్కర్ భవన్, శ్రీకృష్ణ మందిరం, కోటవీధి తదితర ప్రాంతాల్లో జన్మభూమి సభలు నిర్వహించారు.

కారు రుణమేళా ప్రారంభం



ఒంగోలు:

సిండికేట్‌బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కారు రుణమేళాను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు శనివారం స్థానిక ఎంఎస్ ఫంక్షన్‌హాలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి మేళాను ఏర్పాటు చేయడం ద్వారా వాహనాలను కొనుగోలు చేసుకునే వారికి సులువుగా ఉంటుందన్నారు. సిండికేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎస్.హరీష్‌బాబు మాట్లాడుతూ మొత్తం 11 రకాల కంపెనీలకు సంబంధించిన 30కిపైగా వాహనాలను ప్రదర్శనకు వచ్చాయన్నారు. కొనుగోలుచేయాలనుకుంటే వారికి మార్కెట్ ధరలో 95శాతం అందిస్తామన్నారు. ఎల్‌డీఎం వెంకటేశ్వరరావు , పలు బ్రాంచీల మేనేజర్లు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల ఆందోళనకు సీఐటీయూ మద్దతు

ఒంగోలు టౌన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల ఆందోళనకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ మజుందార్, సీహెచ్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2004 నుంచి సర్వీసులో చేరిన ఉద్యోగులకు ప్రభుత్వాలు పెన్షన్ స్కీమ్‌ను ఎత్తివేశాయన్నారు. ఈ స్థానంలో వచ్చిన సీపీఎస్‌లో కనీస పెన్షన్‌కు గ్యారంటీ లేదన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ నిర్వహించనున్న ధర్నాల్లో సీఐటీయూ నాయకులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

ఓడీఎఫ్‌పై క్విస్ విద్యార్థుల మానవహారం



ఒంగోలు: స్థానిక క్విస్ డిగ్రీ, పీజీ కాలేజీ విద్యార్థులు వెంగముక్కలపాలెంలో ఓడీఎఫ్‌పై (బహిరంగ మల విసర్జన నిషేధం) ప్రజల్లో అవగాహన పెంచేందుకు శనివారం మానవహారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ బండారుపల్లి రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

5కె రన్‌ను విజయవంతం చేయండి

ఒంగోలు అర్బన్: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహిస్తున్న 5కె రన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 6 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి నెల్లూరు బస్టాండ్, మినీ స్టేడియం, సౌత్ బైపాస్ నుంచి ప్రకాశం భవనం, కలెక్టర్ బంగళా మీదుగా ఏబీఎం కాలేజీ వరకు 5కె రన్ సాగుతుందన్నారు. రన్‌లో విజేతలైన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.

హామీలు అమలు చేయకుంటే మరో పోరాటం

ఒంగోలు టౌన్: రాష్ట్రంలోని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు నిర్వహించిన ఐదు రోజుల సమ్మెకు ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే మరో పోరాటం చేస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె. సామ్రాజ్యం హెచ్చరించారు. స్థానిక సీఐ టీయూ కార్యాలయంలో శనివారం ఏ ర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సమ్మె సందర్భంగా డీఎంఏ సమక్షంలో జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీలను వెం టనే అమలు చేయాలని డిమాండ్ చేశా రు. జేఏసీ ఆధ్వర్యంలో ఐక్యంగా జరి గిన సమ్మెను సహించలేని ఏఐటీయూసీ నా యకత్వం సీఐటీయూపై బురదజల్లే ప్రయత్నం చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. విలేకరుల సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీరాం శ్రీనివాసరావు, కార్యదర్శి యూ రత్నకుమారి, రంపతోటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

25న ఒంగోలులో ఆంధ్ర బ్యాడ్మింటన్ లీగ్

పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించిన అదనపు ఎస్పీ ఉదయరాణి

ఒంగోలు: స్థానిక లార్డ్‌కృష్ణాషటిల్ అకాడమీలో ఈ నెల 25న జరగనున్న ఆంధ్ర బ్యాడ్మింటన్ లీగ్ పోటీకి సంబంధించిన బ్రోచర్‌ను జిల్లా అదనపు ఎస్పీ ఏబీటీఎస్ ఉదయరాణి, లార్డ్‌కృష్ణా షటిల్ అకాడమీ చైర్మన్ శిద్దా సుధీర్, అధ్యక్షుడు అద్దంకి మురళీకృష్ణ ఆవిష్కరించారు. స్థానిక సురక్షాకాలనీలోని లార్డ్‌కృష్ణా షటిల్ అకాడమీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఏఎస్పీ ఉదయరాణి మాట్లాడుతూ క్రీడలంటే ప్రతి ఒక్కరిలోను ఉల్లాసం, ఉత్సాహం ఉంటాయని, అయితే పోటీతత్వంతో జరిగే ఆటలు మాత్రం ఉత్కంఠను కూడా కలిగిస్తాయన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఒంగోలు కేంద్రం కావడం అభినందనీయమని పేర్కొంటూ ప్రకాశం బుల్స్ రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. లార్డ్‌కృష్ణా షటిల్ అకాడమీ చైర్మన్ శిద్దా సుధీర్, అధ్యక్షుడు అద్దంకి మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 20న తొలి లీగ్ మ్యాచ్ విజయనగరంలో జిల్లాలో ప్రారంభం అవుతుందని, ప్రకాశం లీగ్ ఈనెల 25న స్థానిక లార్డ్‌కృష్ణా షటిల్ అకాడమీ ఆవరణలో జరుగుతుందన్నారు. సెమీఫైనల్ మ్యాచ్‌లు నెల్లూరులో, ఫైనల్ మ్యాచ్ కర్నూలులో జరుగుతుందని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నాగరాజు, ఎం.రఘుబాబు, దండే శ్రీనివాసరావు, శ్రీహరి, హఫీజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

sunday special



సిద్ధాంతులను ఆశ్రయించి కాన్పులకు ముహూర్తాలు పెట్టిస్తున్నారు
తిథీనక్షత్రం చూసుకుని తేదీ నిర్ణయించుకుంటున్నారు..
మంచి ఘడియ ఏదో తెలుసుకుని గర్భాన్ని కోయిస్తున్నారు..
బిడ్డపుట్టిన వేళా విశేషం అనే మాటకు
అర్థాన్నే మార్చేస్తున్నారు..


పద్ధతి కాదు బిడ్డా..

ముహూర్తం చూసుకుని గర్భిణులకు సిజేరియన్

ముందస్తు ఆపరేషన్లతో శిశువుల ఆరోగ్యానికి హాని అంటున్న వైద్య నిపుణులు

చీమకుర్తి రూరల్:

ఆశ్లేష నక్షత్రంలో పుట్టిన ఆడపిల్లను కోడలుగా తెచ్చుకోవడానికి అత్తలు ఇష్టపడరు. ఆ నక్షత్రంలో పుట్టిన ఆడపిల్లతో అత్తకు ప్రాణ గండం ఉందని శాస్త్రాలు చెబుతున్నాయి. అలాంటి ఆడపిల్లల తల్లిదండ్రులు అత్త లేని ఇళ్లలో పెళ్లి సంబంధాలు వెతుకుతుంటారని వినికిడి. రోహిణి నక్షత్రంలో పుట్టిన బిడ్డతో మేనమామకు గండం ఉంది. అందుకే పుట్టిన వెంటనే బిడ్డ ముఖాన్ని నేరుగా చూడకుండా నూనెలో చూపించి మేనమామకు ఉన్న గండాన్ని తొలగించుకుంటారు. ప్రముఖ మహాకవి తులసీదాస్ మూలా నక్షత్రంలో పుట్టారు. ఆ నక్షత్రంలో పుట్టిన వారి తల్లిదండ్రులకు ప్రాణగండం ఉందని తులసీదాస్‌ను అప్పట్లో తల్లిదండ్రులు అడవుల్లో వదిలేశారని చరిత్రకారులు పేర్కొన్నారు. అసలు ఈ గొడవంతా ఎందుకనుకున్నారో ఏమో.. ఇటీవల పుట్టే బిడ్డలకు మంచి నక్షత్రం, తిథి, రాశిని ఎంపిక చేసి ఆ రోజునే పుట్టేటట్టుగా చేసుకుంటే పోలా..? అని ఆలోచిస్తున్నారు. సిద్ధాంతులను సంప్రదించి జన్మ నక్షత్రాన్ని ఎంపిక చేసి ఆ రోజున ఆస్పత్రిలో తమ పిల్లలకు కాన్పు జరిగే సంప్రదాయానికి అలవాటుపడ్డారు. అందుకేనేమో గత ఏడాది సెప్టెంబర్ 15న పునర్వసు నక్షత్రం, దశమి తిథి కుదిరింది. ఏకంగా మంచి ముహూర్తం కావడంతో ఆ ఒక్కరోజే ఒంగోలులోని ఒక ఆస్పత్రిలో ఏకంగా 20 మంది గర్భిణులకు సిజేరియన్ ప్రసవం చేయించారు.



బిడ్డ పుట్టగానే పుట్టిన ఘడియలు ఎలా ఉన్నాయి..? నక్షత్రం ఏమై ఉంటుంది..? రాశి ఏమిటనే ఆత్రుతతో సిద్ధాంతి వద్దకు వెళ్లి బాగుంటే 'హమ్మయ్యా' అనుకునేవారు. అమావాస్య రోజు పుట్టాడనో, లేక పేగులు మెడకు తగిలించుకుని పుట్టాడనో తెలిస్తే సిద్ధాంతులు చెప్పినట్టుగా ఏదో ఒక గుడికి వెళ్లి శాంతి చేయించి 'గండం గడిచింద'ని ఊపిరి పీల్చుకునే వారు. కానీ నేడు కాలం మారింది, ఆలోచనలు వెంపల చెట్లకు దోట్లేస్తున్నాయి. కూతురు లేక కోడలికి 9వ నెల రాగానే స్కానింగ్‌లో డాక్టర్ ముందుగానే ఎక్స్‌పెక్టెడ్ డేట్ (ఈడీడీ) ఇస్తారు. దాని ప్రకారం ఈ రోజు సాయంత్రం లేక రేపు ఉదయం నొప్పులు రావచ్చు. ఆ సమయంలో మీకు ఎప్పుడు మంచి రోజో సిద్ధాంతి వద్దకు వెళ్లి జన్మనక్షత్రం చూసుకుని వస్తే దాని ప్రకారం.. బిడ్డను బయటకు తీద్దామంటూ కొందరు డాక్టర్లు ఉచిత సలహా ఇస్తున్నారు. దీంతో హుటాహుటిన బంధువులు డెలివరీకి ఉన్న ఆ కాస్త సమయంలో మంచి సమయం ఏదో సిద్ధాంతి వద్దకుపోయి మూహూర్తం పెట్టించుకుని వచ్చి డాక్టర్లకు చెబుతున్నారు. తల్లిదండ్రులు కోరుకున్న జన్మ నక్షత్రాన బిడ్డ పుట్టడంతో వారి బంధువుల్లో చెప్పలేనంత ఆనందంతో బిడ్డను తీసుకుని ఇంటికి వెళ్తున్నారు. ఇదీ ప్రస్తుతం పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అందరూ పాటిస్తున్న నూతన సంప్రదాయం. ఇటీవల నెల రోజుల వ్యవధిలో చీమకుర్తిలో రెండు కుటుంబాల్లో


> తిథి, నక్షత్రం, రాశి చూసుకొని పిల్లలను బయటకు తీసుకురాగలరేమోగానీ వారి తలరాత జ్యోతిష్యంలో చెప్పిన విధంగా ఉండబోదని కొంతమంది కొట్టిపడేస్తున్నారు. ఇలాంటి చర్యలు ఆత్మ సంతృప్తి కోసమే తప్ప వాటి వలన ప్రయోజనం ఉండబోదని అంటున్నారు. మంచి జాతకాల్లో పుట్టిన వారంతా మంచోళ్లే అయితే.. రాబోయే రోజుల్లో చెడ్డవారనే వారు ఉండనే ఉండరా? అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇలాంటి సంప్రదాయం పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపి లేనిపోని ప్రమాదాలకు దారితీస్తుందనే వాదన కూడా వినిపిస్తోంది.

పల్లెలకూ పాకిన 'నూతన సంప్రదాయం'

ఇద్దరికి మంచి జన్మనక్షత్రాన్ని ఎంపిక చేసి ఒంగోలులోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో డెలివరీ చేయించారు. కొండపి మండలంలోని సమీప గ్రామంలో మరో వ్యక్తికి ఇలాగే చేయించారు. మద్దిపాడులో రెండు నెలల క్రితం ఒక కుటుంబం ఇలాగే ముహూర్తాలు పెట్టించుకుని మరీ శిశువును బయటకు తీయించారు. చీమకుర్తి, ఒంగోలు, పొదిలి, పరిసర ప్రాంతాల్లోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇలా ముహూర్తాలు చూసుకుని డెలివరీ చేయిస్తున్న కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. ఒక్క ఒంగోలులోనే పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో వందల సంఖ్యలో సిజేరియన్ ఆపరేషన్లు చేయగా.. వాటిలో 60 శాతానికి పైగా ఇలా తిథి, నక్షత్రం చూసి బిడ్డలను డెలివరీ చేస్తున్న కేసులు ఉన్నాయి.

జన్మ నక్షత్రానికి ఎందుకంత ప్రాధాన్యం

నక్షత్రాలు 27 ఉన్నాయి. ప్రతి నక్షత్రానికి నాలుగు పాదాలు ఉంటాయి. వాటిలో స్వాతి, అనూరాధ, ఉత్తరాషాడ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, ఉత్తరాషాడ, పునర్వసు నక్షత్రాల్లోని నాలుగు పాదాలు మంచివేనని సిద్ధాంతులు చెబుతున్నారు. జ్యేష్ట నక్షత్రంలో నాలుగు పాదాలు ప్రమాదకరమైనవని శాస్త్రాలు చెబుతున్నాయి.! మఖ నక్షత్రంలో పుడితే పుట్టే బిడ్డకు ప్రాణగండం ఉందంట.! ఇక తిథులలోకి వస్తే అవి మొత్తం 15 ఉన్నాయి. వాటిలో తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి మంచివంటారు. రాశుల విషయానికి వస్తే మొత్తం 12 ఉన్నాయి. వాటిలో వృషభ రాశి, మిథునం, తుల, కుంభం మంచివంటారు. పురాణాల్లో రాజ్యమేలే రాజుల జన్మనక్షత్రాలను బట్టి వారి జాతకాలను జ్యోతిష్యులు చెప్పేవారనే సంగతి తెలిసిందే. అలాగే మన పిల్లలకు పుట్టే పిల్లల జన్మ నక్షత్రాలు, తిథి, రాశి బాగుంటే వారి జాతకాలు బాగుంటాయని, చక్కని జీవితాన్ని గడుపుతారనే ఆశ, నమ్మకంతోనే అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుంటూ.. ఆస్పత్రుల్లో సాంకేతిక పరిజ్ఞానం సాయంతో కావాల్సిన నక్షత్రాన బిడ్డలకు జన్మనిస్తున్నారు.





అడ్వాన్స్ అయినా.. ఆలస్యమైనా ఆరోగ్యంపై ప్రభావం

బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణికి 9 నెలలు నిండాలి.. శిశువు 2.5 కిలోల బరువు ఉండాలి. సహజంగా నొప్పులు వచ్చినప్పుడే డెలివరీ చేయించాలి. ఇవేమి పట్టించుకోకుండా సిద్ధాంతి వద్ద చెప్పించుకొచ్చిన మూహూర్తం దాటిపోతుందని బిడ్డను త్వరగా బయటకు తీయమని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో కొంతమంది డాక్టర్లు ఒత్తిడి చేసే వ్యక్తుల స్థాయిని బట్టి ఎదురు చెప్పలేక ముందుగానే బిడ్డలను బయటకు తీసే ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని చోట్ల డెలివరీ సమయం ముంచుకొస్తున్నా ముహూర్తం సమయం ఇంకా రాకపోవడంతో డెలివరీని జాప్యం చేయండని ఒత్తిడి చేస్తుండటంతో తల్లీబిడ్డల ఆరోగ్యం ప్రమాదంలో చిక్కుకుంటోంది. మద్దిపాడులో ఒక గర్భిణికి డెలివరీ చేయకుండా కాస్త ఆగండని బంధువులు చెప్పడంతో బిడ్డ కడుపులోనే చనిపోయింది. ఒంగోలులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నెలన్నర క్రితం ఓ గర్భిణికి ముందస్తుగా ప్రసవం చేయించడం వల్ల నెల రోజుల పాటు శిశువుకు స్నానం చేయించలేని పరిస్థితి ఏర్పడింది.

పెట్టుడు ముహూర్తాలు సరికాదు



బిడ్డ జన్మ నక్షత్రం మంచిదైతే వారి జీవితం బాగుంటుంది. సహజ ప్రసవం జరిగినప్పుడు ఘడియలు, నక్షత్రాలు చూసుకోవాలే తప్ప.. పెట్టుడు నక్షత్రాలు, ఘడియలు, రాశులు చూసుకుని పిల్లలను బయటకు తీయడం సరికాదు.

– మద్దాళి మాధవరావు, సిద్ధాంతి, చీమకుర్తి

నొప్పులొచ్చినప్పుడే కాన్పు చేయాలి

గర్భిణికి 9 నెలలు నిండితేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది. శిశువు సాధారణంగా 2.5 కేజీల బరువు ఉండాలి. నొప్పులు వచ్చినప్పుడు కాన్పు చేస్తేనే బాగుంటుంది. నొప్పులు రాకుండా ముందుగా తీసినా, నొప్పులు వచ్చిన తర్వాత జాప్యం చేసినా పిల్లల ఆరోగ్యానికి మంచిది కాదు.

– డాక్టర్ హేమలత, వేములపాడు


కనిగిరి సీఐ మరవనేని సుబ్బారావు

వృత్తి పట్ల నిబద్ధత.. కేసులు ఛేదించడంలో ముందంజ.. చురుకుదనంతో నేరగాళ్ల వెన్నులో వణుకు పుట్టించడంలో తనకు తానే సాటి.. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో మేటి.. కనిగిరి సీఐ మరవనేని సుబ్బారావు. క్లిష్టమైన కేసులను సైతం సవాల్‌కు స్వీకరించి నిందితులను కటకటాల వెనక్కి నెడుతూ డీజీపీ వంటి ఉన్నత స్థాయి పోలీసు అధికారి నుంచి ఆయన శెభాష్ అనిపించుకుంటున్నారు.

మరవనేనిని మరిచిపోరు!

- నేరగాళ్ల వెన్నులో వణుకు పుట్టిస్తున్న కనిగిరి సీఐ మరవనేని సుబ్బారావు
- ఆయన తన సర్వీస్ రివాల్వర్ ఎక్కుపెడితే.. తప్పదు గురి
- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీసు అధికారి అవార్డు సొంతం
- జిల్లాలో ఎస్పీ సత్య ఏసుబాబు నుంచి ప్రశంసల జల్లు

కనిగిరి:

సీఐ మరవనేని సుబ్బారావు విధి నిర్వహణలో అటు ఉన్నతాధికారుల నుంచే కాకుండా ప్రజల నుంచి కూడా మంచి పేరు తెచ్చుకుంటున్నారు. 2004లో గుంటూరు జిల్లా మంగళగిరి ఎస్‌ఐగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సుబ్బారావు మంచి పోలీసు అధికారిగా గుర్తింపు పొందారు. పదోన్నతి తర్వాత 2013లో సీఐడీ సీఐగా నెల్లూరులో పనిచేశారు. సీఐగా పిడుగురాళ్లలో రెండేళ్లు పనిచేశారు. గురుజాలలో ఎస్‌ఐగా పనిచేసినప్పుడు ఫ్యాక్షన్‌పై ఉక్కుపాదం మోపి మంచి పేరు గడించారు. ప్రసుత్తం 12 నెలల నుంచి కనిగిరి సీఐగా విధులు నిర్వహిస్తున్నారు.

చిరిగిన టికెట్ ముక్కే ఆధారం

2017 ఫిబ్రవరిలో హెచ్‌ఎంపాడు మండలం వేములపాడు ఘాట్ వద్ద కారు దహనమైంది. పక్కనే ఓ మహిళ మృతదేహం ఉండటం అప్పట్లో సంచలనం రేపింది. కారు దహనం సమాచారంతో అక్కడికి వెళ్లిన పోలీసులకు సాయంత్రానికి అక్కడికి 100 మీటర్ల దూరంలో మహిళ దారుణ హత్యకు గురైనట్లు గుర్తించారు. మహిళను పెట్రోల్ పోసి దారుణంగా శరీరం మొత్తం కాల్చేశారు. కేవలం పాదాలు మాత్రమే మిగిలి ఉన్నాయి. మొదట్లో ఆ రెండు ఘటనలు ఒకే నేరానికి సంబంధించినవిగా భావించారు. కేసు దర్యాప్తునకు రంగంలోకి దిగిన సీఐ సుబ్బారావు.. సంఘటన స్థలంలో దూరంగా పడి ఉన్న చిరిగిన బస్సు టికెట్ ముక్కను గుర్తించారు. దాని ఆధారంగా కేసు దర్యాప్తు ప్రారంభించి రెండు వేర్వేరు ఘటనలుగా నిర్ధారించారు. వారం రోజుల్లో రెండు కేసులనూ ఛేధించారు. వివాహేతర సంబంధ నేపథ్యంలో గుంటూరుకు చెందిన మహిళను నిందితుడు వేములపాడు ఘాట్ వద్దకు తీసుకొచ్చి పెట్రోలు పోసి కాల్చి దారుణంగా హత్య చేసినట్లు తేల్చారు. నిందితుడికి సైతం సంకెళ్లు వేశారు. దహనమై ఉన్న కారు దొంగతనం చేసి తీసుకొచ్చిందిగా గుర్తించారు. ఆ కేసులో నిందితులను పట్టుకుని ఉప్పుగుండూరు, గన్నవరం, విజయవాడ ప్రాంతాల నుంచి సుమారు రూ.6 లక్షల విలువైన మూడు కార్లను రికవరీ చేశారు. ఈ కేసులో రాష్ట్ర స్థాయిలో పోలీసు శాఖ ఇచ్చే ఏబీసీడీ అవార్డుల్లో ఆయన నాలుగో స్థానంలో గుర్తింపు పొందారు.

కేసును ఛాలెంజ్‌గా తీసుకోవడం ఆయన ప్రత్యేకం

సంక్లిష్టమైన కేసును ఆయన ఛాలెంజ్‌గా తీసుకుంటారు. పీసీపల్లి మండలం ఇర్లపాడులో చిన్నారి సియోని (5) లైంగికదాడి, హత్య కేసును సీఐ సుబ్బారావు అత్యంత ఛాలెంజ్‌గా తీసుకుని ఛేదించారు. నిందితుడికి కనీసం అధార్‌కార్డు, రేషన్ కార్డులేదు. ఫోన్ సైతం ఉపయోగించడు. నిందితుడు పేరయ్య చిన్నారిని కిడ్నాప్ చేసిన రోజు (జూన్ 20)న తొలుత చిన్నారి సియోని తండ్రితో జరిపిన సంభాషణ విషయాలు, ఆనవాళ్ల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. సుమారు 40 రోజులు ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో జల్లెడ పట్టి కేసును ఒక కొలిక్కి తెచ్చారు. ఆగస్టు 29న గుంటూరు జిల్లా పొన్నూరులో నిందితుడిని సీఐ బృందం పట్టుకుంది. ఈ కేసులో ఎస్పీ నుంచి ప్రశంసలు అందుకున్నారు. పోలీస్ శాఖ అందించే స్మార్ట్ కాప్ అవార్డును సైతం ఎస్పీ చేతుల మీదుగా తీసుకున్నారు. పోలీస్ శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2017 ఏబీసీడీ అవార్డుకు (జూన్, జూలై, అగస్టు)కు సీఐ సుబ్బారావును ఎంపిక చేశారు. ఈ మేరకు గతేడాది డిసెంబర్ 13న విజయవాడలో అప్పటి డీజీపీ నండూరి సాంబశివరావు చేతుల మీదుగా ఏబీసీడీ (అవార్డ్ ఆఫ్ బెస్ట్ క్రైం డిటెక్షన్) అవార్డును సీఐ అందుకున్నారు.


అప్పటి డీజీపీ నుంచి ఏబీసీడీ అవార్డు తీసుకుంటున్న సీఐ సుబ్బారావు


ఎస్పీ సత్య ఏసుబాబు నుంచి స్మార్ట్‌కాప్ అవార్డు తీసుకుంటూ..

అంతేనా..

రాష్ట్రంలోనే సంచలనం రేపిన రాజమండ్రిలో మసీద్ మౌజన్ హత్య కేసును సీఐ రెండు రోజుల్లో ఛేదించారు. కనిగిరి సీఐతో కూడిన బృందం దర్యాప్తు చేపట్టి నిందితుడు సంఘటన స్థలంలో వదిలిన రాజఖైనీపై గల వేలిముద్రల ఆధారంగా.. సాంకేతికతను వినియోగించుకున్నారు. డిసెంబర్ 30న దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో సాంకేతికతతో పాటు ఇటీవల రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో జరిగిన చోరీ ఘటనలు.. కీలకంగా చేసుకుని దర్యాప్తు ప్రారంభించి రెండు రోజుల్లో అనంతపురం జిల్లా ఉరవకొండలో నిందితుడు మణిరత్నం అలియాస్ మణిని పట్టుకున్నారు. దీంతో సీఐ సుబ్బారావుకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందాయి. ఇటీవల కనిగిరి వచ్చిన ఎస్పీ సత్య ఏసుబాబు ప్రత్యేకంగా సీఐ మరవనేనిని అభినందించారు.

చికిత్స పొందుతున్న బాలుడి మృతి


ప్రమాదానికి కారణమైన వాటర్ వాల్వ్


నాయబ్ రసూల్ (ఫైల్)

గిద్దలూరు:

తాగునీటి పైపులకు ఏర్పాటు చేసిన వాల్వ్‌పై పడిన బాలుడు గాయాలపాలై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు. అందిన సమాచారం ప్రకారం.. పట్టణంలోని ఐదో వార్డు కొప్పువారి వీధికి చెందిన బాలుడు నాయబ్‌రసూల్ (10) ఈ నెల 2వ తేదీన బాల్‌తో ఆడుకుంటున్నాడు. బాల్ రోడ్డు పక్కన ఉన్న వాటర్ వాల్వ్ వైపునకు వెళ్లడంతో బాల్‌ను అందుకునే ప్రయత్నంలో అతను భూమిపైకి బిగించిన వాల్వ్‌పై పడ్డాడు. బాలుని పొట్టలో వాల్వ్‌పై ఉన్న బోల్టు గుచ్చుకుని గాయమైంది. స్థానిక ప్రైవేటు వైద్యశాలలో ప్రథమ చికిత్స చేయించి నంద్యాల తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు నాయబ్ రసూల్ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

నీటి పైపులు భూమిలో వేసి అక్కడే అమర్చాల్సిన వాల్వ్‌ను భూమిపై ఏర్పాటు చేసి దాని చుట్టూ కనీసం రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే బాలుడు చనిపోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు.

ఆర్టీసీ బస్సులో రూ.20 వేలు మాయం

మార్టూరు: ఆర్టీసీ బస్సులో ప్రయాణీకురాలి పర్సు నుంచి రూ.20 వేలు మాయమయ్యాయి. ఈ ఘటనపై స్థానిక పోలీసుస్టేషన్‌లో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. వివరాలు.. అమరావతి నుంచి తిరుపతి వెళ్తున్న ఆర్టీసీ బస్సులో గాయత్రి ప్రత్యూష అనే మహిళ ప్రయాణిస్తోంది. ఆమె వద్ద ఉన్న పర్సులో రూ.20 వేల నగదు మార్గమధ్యంలో మాయమైంది. స్థానిక జొన్నతాళి సెంటర్‌లో శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో బస్సు నుంచి ఓ ప్రయాణికుడు తనకు ఆరోగ్యం బాగాలేదంటూ హడావిడిగా దిగి వెళ్లిపోయాడు. తన సమీపంలో కూర్చొని ప్రయాణిస్తున్న గాయత్రి ప్రత్యూష అనే మహిళ అనుమానంతో తన పర్సు చూసుకోగా అందులో ఉన్న రూ.20 వేల నగదు మాయమైనట్లు గుర్తించి తోటి ప్రయాణికులను అప్రమత్తం చేసింది. దిగిపోయిన ప్రయాణికుడు ఎంతకూ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసి అదే బస్సులో గాయత్రి ప్రత్యూష వెళ్లిపోయింది. ఇదిలా ఉండగా రాత్రి 12 గంటల సమయంలో జొన్నతాళి సెంటర్‌లో గస్తీ తిరుగుతున్న ఓ కానిస్టేబుల్.. అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ వ్యక్తిని స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా అతని వద్ద రూ.20 వేలు దొరికినట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసులు ఫోన్ ద్వారా ప్రత్యూషను సంప్రదించారు.

చైన్ స్నాచర్ అరెస్టు

ఒంగోలు క్రైం: నగరంలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న యువకుడిని తాలూకా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ మేరకు సీఐ గంగా వెంకటేశ్వర్లు స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుడి వివరాలు వెల్లడించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు నగరం సంతపేటకు చెందిన కంచి జగదీష్ ద్విచక్ర వాహనంపై వచ్చి మహిళల మెడల్లో బంగారు ఆభరణాలు లాక్కెళ్తుంటాడు. ఒకవేళ మహిళలు ఎదురు తిరిగితే కారం కళ్లల్లో చల్లటం, లేకుంటే కత్తితో బెదిరించి పారిపోతాడు. అదే తరహాలో 2017 అక్టోబర్ 6న మధ్యాహ్నం నగరంలోని సుందర్ నగర్‌లో ఓ స్కూలు వద్ద సూరపురాజు సుభాషిణిని బెదిరించి ఆమె మెడలోని నల్లపూసల దండ లాక్కొని వెళ్లాడు. 2017 డిసెంబర్ 23న సాయంత్రం రాజీవ్ నగర్‌లో నడుచుకుంటూ వెళ్తున్న రెబ్బవరపు సుబ్బాయమ్మ మెడలో బంగారు చైన్ లాక్కొని వెళ్లాడు. మహిళ కేకలు వేయడంతో సరిసర ప్రాంతాల వారు రాగా అందరినీ కత్తితో బెదిరించి పారిపోయాడు. దక్షిణ బైపాస్‌లో తాలూకా ఎస్‌ఐ మెండా శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి నిందితుడు జగదీష్‌ను అరెస్టు చేశారని సీఐ వివరించారు. అతడి నుంచి నల్లపూసల దండ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.


జగదీష్

సీనియర్ అసిస్టెంట్ అనుమానాస్పద మృతి

ఒంగోలు క్రైం: నగరంలోని మినీ స్టేడియం వెనుక వైపు ఉన్న నీటిపారుదల శాఖ కార్యాలయం వద్ద అందులో పనిచేసే ఉద్యోగి శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. నీటిపారుదల ఎస్‌ఈ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న హనుమంతురావు శుక్రవారం రాత్రి ఇంటికి వెళ్లలేదు. ఇంటికి ఎందుకు రాలేదని కుటుంబ సభ్యులు ఉదయం కార్యాలయం వద్దకు వెళ్లి చూసేసరికి ఆ పక్కన మృతదేహమై కనిపించాడు. తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ మేడా శ్రీనివాసరావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహంతో పాటు పరిసరాలు పరిశీలించారు. కార్యాలయ సిబ్బంది సమక్షంలో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పొలానికి వెళ్లి శవమయ్యాడు..

- వ్యక్తి అనుమానాస్పద మృతి
- పోలీసుల అదుపులో స్నేహితులు

చీమకుర్తి రూరల్: సుబాబుల్ తోటకు నీరు పెట్టేందుకు వెళ్లిన వ్యక్తి.. తెల్లారేసరికి చెక్‌డ్యామ్‌లో శవమై తేలాడు. మంచికలపాడు గ్రామానికి చెందిన పొన్నపల్లి ఏడుకొండలు (42) శనివారం ఎర్రగుడిపాడుకు సమీపంలో ఉన్న చెక్‌డ్యామ్‌లో శవమై తేలాడు. బంధువులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఏడుకొండలు కనిగిరి, గంగవరం, చీమకుర్తికి చెందిన ముగ్గురు స్నేహితులతో కలిసి మర్రిచెట్లపాలెంలోని గ్రానైట్ రాళ్లను లారీలకు లోడు చేసే పనులకు వెళ్తుంటాడు. వారు ఏడుకొండలు ఇంటికి కూడా వస్తూ పోతూ ఉంటారు. ఏమైందో ఏమో ఏడుకొండలు పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శవాన్ని పరిశీలించిన బంధువులు గొంతుపై నులిమిన ఆనవాళ్లను గుర్తించారు. కాల్‌డేటా ఆధారంగా ఆయన స్నేహితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సంఘటన స్థలాన్ని సీఐ ఎం.మురళీకృష్ణ, ఎస్‌ఐ జీవీ చౌదరి సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర

• నీ రాక కోసం



ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత



యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ



ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతన

సంకల్పసిద్ధిరస్తు



కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు



పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన



శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు



సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్



కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం



సంకల్పానికి సలాం



ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..



పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు



విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు



జన తోరణం..



మా దేవుడు నువ్వు..





...ు చూస్తూ..

మళ్లీ రా అన్నా..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది.
ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు..
అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.





జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ

ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

అధైర్యమొద్దు



ఏడ్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్ప యాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.



VEHICLE SALE

■ SALE - A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradhesh. Ct: 9912395688. [IA-0029]



DISTANCE EDUCATION

■ANUదూరవిద్యద్వారాఎట్టివిద్యార్హతలేకుండా B.A., B.Com.,B.Sc,M.A.,M.Com,M.Sc All గ్రూప్స్‌లో చేరుటకు సం|| శ్రీ లక్ష్మీశ్రావణి డిగ్రీ కాలేజి, ఒంగోలు. ✆ 99667 89074, 83318 47522 [OA-330]

ఉచిత కంప్యూటర్ శిక్షణ

■APగ||ద్వారా ఉచితంగా కంప్యూటర్ ట్యాలీ స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించి జాబ్ కల్పించబడును. ఉచిత భోజనం, ఉచిత హాస్టల్ వసతి కలదు. K.K.కంప్యూటర్స్, ఒంగోలు. ✆ 94419 03162 [O-617579]

TET / DSC హిందీ కోచింగ్

■ భవిత + మధీనా TET / DSC హిందీ కోచింగ్ సెంటర్. అన్ని సబ్జెక్టులు హిందీలో బోధించబడును. TET పాసైనవారు మాత్రమే DSC కి అర్హులు. గాంధీనగర్, కర్నూలు. సెల్: 93912 34134, 94407 38608. [L-688690]



PACKERS & MOVERS

■Sai Packers & Movers, The Shifting Experts... House hold Articles Pack & Move all over India. ✆ 91605 77788, 91603 77788, Ongole [O-617710]

■Balaji Packers & Movers House hold Articles Pack & Move all over India. Near Bhashyam School, M.M.Road, Ongole ✆ 95536 66786, 90526 66786 [O-617503]



■HYD, కోహెడ, పెద్దంబర్‌పేట్, బాటసింగారం, పసుమాముల, ఘట్కేసర్ మరియు గుంటూరు పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మదలచిన వారు సం||6300174721,9392895969,9394116886 [G-689]

PLOT FOR SALE

■నూతన రాజధాని అమరావతి నందు CRDA (LP.No:26/2017) చ||గ|| కేవలం రూ.7999/- మాత్రమే. బ్యాంక్ లోన్ & స్పాట్ రిజిస్ట్రేషన్ సదుపాయం కలదు. 99591 27008, 88012 27266 [G-73]

■CRDA అప్రూవల్ ప్లాట్స్ ఇళ్ళ మధ్యలో కలవు. 70% బ్యాంకులోన్ సౌకర్యం కలదు. తాడికొండ అడ్డరోడ్డుకి దగ్గరలో & అమరావతి రాజధానికి దగ్గరలో ప్లాట్లు కలవు. 80745 17588 [G-651]

■ ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో మాజీ డిఫెన్/పారామిలటరీ ఫోర్సెస్ కాలని కొరకు ఒకే చోట 100-500 ఎకరాల అసైన్‌మెంట్, డికెటి పట్టాభూములు కావలెను. అమ్మదలచిన వారు ఏజెంట్స్ సం||9849282079, 9618312389 [C-699313]

■SRKరియల్టర్స్:గుంటూరు సిటీ రాజధానిలో ఇళ్ళు, స్థలాలు,పొలాలు,డ్యూప్లెక్స్ హౌస్‌లు,విల్లాస్, ప్లాట్లు అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ కొనదలచిన/ అమ్మదలచిన సంప్ర|| లోన్ సౌకర్యం కలదు. Ph: 72880 67678 [G-676443]

■AP రాజధాని బౌద్ధ గురువు దలైలామ పర్యాటక కేంద్రం ప్రక్కన CRDA అప్రూవల్ ప్లాట్లు ఇళ్ళ మధ్యలో కేవలం గ||9000/- స్పాట్ రిజిస్ట్రేషన్. 9652194014, 9848131428 [G-676646]

■గుంటూరుసిటీ,గోరంట్లలోని,అంజలి, కల్పతరువు, లాం,చలపతిభాష్యంస్కూల్,సొసైటి,అగతవరప్పాడు,రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్,ప్రైవేట్‌వెంచర్స్ &జనచైతన్యప్లాట్లుఅ/కొసంప్ర|| 97052 29529 [G-676550]

■నెల్లూరు రైల్వేస్టేషన్ నుండి కేవలం 6కి.మీ దూరంలో 11 మరియు 16 లక్షలకు మాత్రమే ఇల్లు నిర్మిస్తున్న మా లే అవుట్‌లో కొద్ది ఓపన్ ప్లాట్లు కలవు. సంప్ర : 85003 03535. [N-0900665]

ఇల్లు అమ్మబడును

■ఒంగోలు లాయర్‌పేట, సాయిబాబా గుడి ఎదురు, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ లైను చివర 112 గజాలు స్థలంలో 2 అంతస్తులు బిల్డింగ్ అమ్మకంనకు కలదు. ✆ 92909 22724, 79810 92782 [O-617550]

LAND FOR SALE

■హైదరాబాద్‌లో తుర్కాన్‌పేట గ్రీన్‌సిటీ, హయత్‌నగర్, కుంట్లూరు, పెద్ద అంబర్‌పేట్, తుర్కయాంజాల్, కోహెడ, మంగలపల్లిలలో ప్లాట్లు కొనబడును సంప్ర|| 9849688626. [HA-5353]

జామాయిల్‌పంట అమ్మబడును

■నెల్లూరు జిల్లా వింజమూరువద్ద మొదటి కట్టింగ్ చేసిన 12ఎ|| జామాయిల్ లీజు పొలము 7 సం|| లీజు కాలము రెండు కటింగ్‌లు వచ్చు జామాయిల్ పంట అమ్మబడును ✆ 72870 26047 [O-561896]

పండ్లతోట అమ్మకం

■134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. సంప్ర : 94401 83778, 94917 79999. [P-1505]

SHOP FOR RENT

■ఒంగోలు, లాయర్‌పేట గరుడా బేకరి ప్రక్కన 790SFT ఏరియాగల షాపు ATM సెంటర్, మెడికల్ గోడౌన్, కొరియర్స్, ఆఫీస్‌లకు అద్దెకివ్వబడును. సం|| ✆ 80086 16094 [O-617586]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించి విడవ ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

TO-LET / LEASE

■ఒంగోలులో అన్ని వసతులు కలిగిన రన్నింగ్‌లో ఉన్న ప్రముఖ హాస్పిటల్ లీజుకు / అద్దెకు యివ్వబడును. ఆసక్తిగల వారు వివరాలకు సంప్ర|| ✆ 98854 98935 [O-617530]



BUSINESS OFFER

■శ్రీదుర్గా ఎంటర్‌ప్రైజెస్: తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మెషిన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం|| బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 90520 22510 [G-676446]

■నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-694987]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీ మాధా కాండిల్స్. ఫోన్: 75501 73997 / 75501 73998. [V- 688784]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీనివాసా కాండిల్స్ & డాల్స్. ఫోన్: 99404 68903 / 73974 93501. [V- 688783]


GOLD FINANCE



■సాయి గోల్డ్ ఫైనాన్స్-బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 81868 32028, 95536 53719 [O-617578]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]


MARRIAGE SERVICES



■L.V.రెడ్డిమ్యారేజ్‌బ్యూరో అన్ని కులముల వారికి 1వ/2వ లేటుమ్యారేజ్ - డైవర్సీస్/ విడోయర్స్, పెన్షనర్స్(స్త్రీ/పు)దేశ,విదేశపెండ్లి సంబంధములు కుదర్చబడును.✆ 81420 11880, 89779 16880 [O-617577]

■భర్త, పిల్లలు ఎవ్వరూ లేని ఒంటరి విడోమహిళ ఆటో వ్యాపారి (60 సం||లు), పాకనాటిరెడ్డికి భార్యగా కావలెను. సంప్ర : 95536 41458. [NA-1316]

CELL PHONE MECHANISM



■సెల్‌ఫోన్ మెకానిజంలో అత్యుత్తమ శిక్షణ 2 నెలల్లో రోజుకి 2గం||లు తెలుగులో నేర్పబడును. పూర్తిగా పాడైన సెల్ ఫోన్స్‌కూడా రిపేరు చేయబడును. SBMC, ONG ✆ 99492 99482 [O-617702]

ASTROLOGY



■శ్రీ లక్ష్మీ గణపతి జ్యోతిష్యాలయము. డి.నెం: 5-21-71/2. 2/12, బ్రాడీపేట, గుంటూరు. 93943 09638, 93900 25758 [G-676592]

కంప్యూటర్ జ్యోతిషాలయం

■పుట్టిన తేది, టైమ్‌ను బట్టి కంప్యూటర్ జాతక చక్రాలు, ఫలితములు, వాస్తు సలహాలు, న్యూమరాలజి, అదృష్టరత్నాలు, రుద్రాక్షలు, దోషపరిహార యంత్రాలు కొరకు సంప్ర|| గాయత్రీ జ్యోతిషాలయం, 60||రోడ్, ఒంగోలు ✆ 98667 73982 [O-617543]

హస్త సాముద్రికము

■మీ రెండు హస్తములలోని రేఖలను, గ్రహ స్థానాలను చూచి నాకు సాధ్యమైనంత వరకు మీ గూర్చి కొన్ని విషయాలు చెప్పగలను గృహ వాస్తు చూడబడును. అప్పికట్ల వెంకటేశ్వరరావు సిద్ధాంతి. తెనాలి. 94414 52404 [G-696645]

AYURVEDA



■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

ఫ్రాంచైజర్స్ కావలెను


■గ్రీన్‌కాఫీ : అధికబరువును తగ్గిస్తూ, ఆరోగ్యాన్ని పెంచే గ్రీన్ కాఫీని మార్కెటింగ్ చేయుటకు ఫ్రాంచైజర్స్ కావలెను. MLM లీడర్లకు మంచి అవకాశం ✆ 99593 05316. www.gtms.co.in [O-617587]

SOCIETY/TRUST

■ఎడ్యుకేషనల్ సొసైటీలు, వెల్ఫేర్ సొసైటీలు, దేవాలయకమిటీలు, మశీదుకమిటీలు, క్రిస్టియన్ సొసైటీలు, ట్రస్ట్‌బైలాలు, ఫరమ్స్ కమిటీలు స్థాపన & నిర్వాహణ కొరకు సంప్ర|| JP కన్సల్టెన్సీ, అంబేద్కర్ భవన్ దగ్గర -ఒంగోలు ✆ 98858 30012. [O-680192]

సొసైటి రిజిస్ట్రేషన్స్

■స్వచ్ఛంద సేవ సంస్థలు, ఎడ్యుకేషనల్ సొసైటి ట్రస్టు, ఫౌండేషన్, ఫరమ్ 12A 80G, సొసైటి ఆడిట్, గ్రాంట్స్ అప్లికేషన్స్ సంప్ర|| ✆ 97053 55619 [O-617508]



■22సం||వయసుపైబడిన స్త్రీ/పులకు లైఫ్ సెక్యూరిటియిస్తున్న Vartically కంపెనీలో మంచి అవకాశము. Q: ఇంటర్ ఆపైన. మీ పూర్తి బయోడేటా SMS మాత్రమేచేయండి ✆ 96421 23998 [O-617713]

■ప్రముఖ / జూనియర్ కాలేజి నందు వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలెను. మంచి జీతం + అలవెన్స్‌లు కలవు. Q: 10th / ఇంటర్ / డిగ్రీ A: కనీసం 22 సం||. సంప్ర|| ✆ 80743 50407, 99489 64777 [O-617712]

■B.Tech (సివిల్/మెకానికల్) AgB.Sc Horti-B.Sc, Ag.Engineering, M.Pharmacy అర్హత కలవారు టీచింగ్ చేయుటకు వెంటనే కావలెను. e-mail: bitscollegeresumes @ gmail.com సంప్ర|| ✆ 95055 04217. [O-617584]

■బెల్లంకొండ విద్యా సంస్థలు-పొదిలిలో వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీ/పులు కావలెను. అర్హత: ఇంటర్/డిగ్రీ. జీ||6-7వేలు. A: 30-40 సం||, సంప్ర||✆ 95055 04217. [O-617585]

■ప్రముఖ 3వీలర్స్ కంపెనీకి సేల్స్/సర్వీస్/స్పేర్స్ ప్రకాశం జిల్లా ఆథరైజ్డ్ డీలర్‌కు జిల్లా వ్యాప్తంగా పనిచేయుటకు సేల్స్‌మేనేజర్స్-02, వర్క్స్ మేనేజర్-01, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-02, స్పేర్ పార్ట్ అసిస్టెంట్-01, సర్వీస్ అడ్వజర్-01 కావలెను. ✆ 79873 29375, 76809 42143 [O-617583]

■యూట్యూబ్, గూగుల్, ఫేస్‌బుక్, Amazon, ఫ్లిప్‌కార్ట్ ద్వారా డిజిటల్ మార్కెటింగ్‌తో ప్రతి నెల మంచి ఆదాయం సంపాదించుకోండి. వివరాలకు ✆ 96427 64784 [O-617703]

■ ఒంగోలులోని ప్రముఖ లేడీ టైలరింగ్ షాప్ నందు పనిచేయుటకు అనుభవం గల లేడీ టైలర్స్ వెంటనే కావలెను. సంప్ర|| ✆ 98499 05674, 94405 17968 [O-617582]

■పవన్ ఆటోఫైనాన్స్ నందు జిల్లాలో అన్ని మండలాలకు సేల్స్ / రికవరీ ఎగ్జిక్యూటివ్స్, ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు ఆఫీస్‌లకు లేడీ టెలీకాలర్స్ కావలెను ✆ 90001 02999 [O-617581]

■ఒంగోలు - విజయ్‌కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు M.S ఆఫీసు, Tally + GST, స్పోకేన్ ఇంగ్లీష్ ఫేకల్టీ & ఆఫీస్ స్టాఫ్ (F) కావలెను. ✆ 93989 29211, 99855 18991 [O-617706]

■అన్ని ప్రముఖ బ్యాంకుల మొక్క అన్ని లోన్స్‌కు సంబందించిన ఆథరైజ్డ్ ఏజెన్సీ SRS Capital LLP నందు పనిచేయుటకు M/F సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్‌లీడర్స్ కావలెను ✆ 90007 93579 [O-617580]

■TV-4G న్యూస్ ఛానల్ నందు కందుకూరు, కొండపి నియోజకవర్గాలలో మండలాల వారిగా ఈవెంట్ వర్క్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను ✆ 94417 18244, 94943 20769 [O-617576]

■మా స్కూల్, కాలేజి నందు స్త్రీ/పు ఫీల్డ్ స్టాఫ్ కొరకు Q: ఇంటర్ / డిగ్రీ / పి.జి. Age: 20to35 జీ||10వేలు+ఇన్సెంటివ్, బోనస్, భోజనం+ రూమ్ వసతి. ఒంగోలునందు తే:10-01-18 ఇంటర్వ్యూ. సంప్ర|| ✆ 87122 88789, 90323 88789 [O-617547]

■పయనీర్ హోండా సర్వీస్ విభాగం కందుకూరు, ఒంగోలు బ్రాంచ్‌లకు వర్క్స్ మేనేజరు, కంప్యూటర్ ఆపరేటర్స్(M),టెలీకాలర్స్,టెక్నిషియన్స్,సర్వీస్ అడ్వయిజర్స్ సూపర్‌వైజర్స్ కావలెను. ✆ 91009 11007 [OA-320]

■షేర్‌లు ఆపరేటింగ్ చేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ - 2 కావలెను. సంబందిత రంగంలో అనుభవము & ఒంగోలు లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర|| ఇస్మాయిల్ గ్రూప్ ✆ 88869 99993 [OA-324]

■అర్జంట్‌గా కావలెను. ప్రముఖ సంస్థలో పనిచేయుటకు ITI, డిప్లమో, డిగ్రి, బి.టెక్ (ఆల్) టెలీకాలర్స్, కం|| ఆపరేటర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ సె||స్టాఫ్ కావలెను ✆ 80964 28398 [O-617571]

■ప్రముఖ బ్యాంకు యొక్క పర్సనల్ లోన్స్ ఏజన్సీ నడుపుటకు బిజినెస్ పార్టనర్స్, టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత. సెల్ : 88858 02000. [N-861471]

■కనుమూరి హాస్పిటల్ నందు ANM నర్సింగ్ స్టాఫ్ మరియు సీనియర్ ల్యాబ్ టెన్నీషియన్ కావలెను. సంప్ర|| ✆ 96188 77557 [G-1901]

■ గాయత్రి ఓల్డేజ్ హోం విజయవాడలో ముసలి వారికి సేవచేయుటకు స్త్రీ/పు 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం||, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 97051 51122, 9553171122, 97051 31122, 95429 61122. [B-0886508]

■ రామకృష్ణ హోం హెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది నర్సులు స్త్రీ/పు (ANM, GNM, B.Sc, MLT, RMP) కావలెను. మంచి జీతం + భోజనం వసతి ఫ్రీ. వ: 20-50 సం. ✆ 95051 24000, 95051 25000 [B-0886511]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం విజయవాడలో ముసలి వారికి సేవచేయుటకు స్త్రీ/పు 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం||, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322. [B-0886507]

■ గాయత్రి హోం హెల్త్ కేర్ విజయవాడ కొరకు 100 మంది నర్సులు స్త్రీ/పు (ANM, GNM, B.Sc, MLT, RMP) కావలెను. మంచి జీతం + భోజనం వసతి ఫ్రీ. వ: 20-50 సం. ✆ 9542851122, 9542861122. [B-0886512]

■ ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. Qly: 10th Pass ఆపైన. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: ✆ 9640141999. [B-595840]

■జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం||లో సూపర్‌వైజర్లు, టింలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ||10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం|| 9703417043, 8367642170 [C-699306]

■మీ దండోరా టి.వి.చానల్‌లో పని చేయుటకు జిల్లాల వారీగా రిపోర్టర్స్, కెమెరామెన్, నియోజక వర్గాల వారీగా రిపోర్టర్స్ కావలెను. సంప్రదించండి : 83310 68064, 97019 66097 [N-867084]

■మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం||లకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో|| ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57728. [V- 306]

■ ఒంగోలులోని ప్రముఖ థియేటర్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ లేడీస్ & బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 7013043258, 9010317787. [B-699654]

■ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్ 2 నెలల కోర్సులు ఉచితభోజనవసతి.అర్హత:10th ఆపైన. వయస్సు: 18-30సం|| ప్లేస్‌మెంట్ చూపించబడును. సంప్ర: 81258 94085, 81422 82564 [G-676052]

■ఉద్యోగ అవకాశాలు AP నందు అర్హత: 10th-మాస్టర్‌డిగ్రీ.ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: Techno Fin IT Solustion Pvt. Ltd. లక్ష్మీపురం, గుంటూరు. 90303 15618, 90303 15620 [G-676345]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నవ్యాంధ్ర రాజధాని అమరావతి CRDA అనుమతి పొందిన ప్లాట్లు అమ్ముటకు ఏజెంట్లు కావలెను. 88975 44844 [G-72]

■ప్రథమ్ NGO లో ఒకేషనల్ ట్రైనింగ్ (స్కిల్స్ డెవలప్‌మెంట్) ప్రోగ్రాం కొరకు అన్ని మండలాల నుండి ఫీల్డ్ మొబిలైజర్ కావలెను. సంప్ర: 9550692853. [M-598544]

పంట నష్టం అంచనాలకు జన్మభూమి దెబ్బ

ఒంగోలు టూటౌన్: పంట నష్టం అంచనాలు ఇప్పట్లో అయ్యేలా కనిపించడం లేదు. జన్మభూమి దెబ్బతో పంటనష్టం అంచనాలు అనుకున్న సమయానికి అందించే పరిస్థితి లేకుండా పోయింది. జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు అధికారులందరూ జన్మభూమి సభలకు హాజరవుతుండటంతో పరిస్థితి తారుమారైంది. దీంతో పంటనష్టం అంచనాలు అంతంత మాత్రంగా సాగుతున్నాయి. ఖరీఫ్, రబీలో వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న పంటల నష్టం అంచనా వేసేందుకు ప్రభుత్వం డిసెంబర్ చివరిలో అనుమతిచ్చింది.

ఖరీఫ్‌లో 45 మండలాల్లో కరువు ఉండగా.. రబీలో జిల్లాలోని అన్ని మండలాలు కరువు జాబితాలో ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పంటనష్టం అంచనాలకు అధికారులు గ్రామ, మండల, డివిజనల్, జిల్లా స్థాయి వరకు ప్రత్యేక బృందాలను నియమించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 33 శాతం దెబ్బతిన్న పంటలను మాత్రమే గుర్తించాలని ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన పంట నష్టం బృందాలకు జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి దెబ్బతగిలింది. అందరూ జన్మభూమి సభలకు హాజరు కావాల్సి ఉండటంతో అసలు లక్ష్యం ముందుకు సాగని దుస్థితి నెలకొంది. ఇప్పటి వరకు ఖరీఫ్ పంట నష్టం వివరాలు కేవలం 47,076 వేల హెక్టార్లలో మాత్రమే అంచనా వేశారు. దీనిలో ప్రధానంగా కంది, పత్తి, ఆముదం పంటలు ఉన్నాయి. కంది పంట నష్టం 80 శాతం వరకు ఉంది. వీటి తరువాత వరి, మినుము, అలసంద పంటలు ఉన్నాయి. రబీ మొత్తం వర్షాభావం ఎదుర్కొంటోంది. దీంతో అన్ని మండలాలు పంటనష్టం అంచనాల జాబితాలో ఉన్నాయి. ఇప్పటి వరకు కేవలం 9,126 హెక్టార్లు మాత్రమే పంటనష్టం అంచనాలు జిల్లా కేంద్రానికి చేరాయి. వీటిలో ప్రధానంగా మినుము 2,800 హెక్టార్లు, శనగ 3,700 హెక్టార్లు, అలసంద 200 హెక్టార్లు, ఉలవ పంట 163 హెక్టార్లు ఉంది. వరి మాత్రం 66 హెక్టార్లు ఉండగా మొక్కజొన్న 2 హెక్టార్లు మాత్రమే ఉంది. కేవలం 33 శాతం పంటనష్టం అంచనాలే జిల్లాకు చేరాయి. పప్పు ధాన్యాలు, నువ్వులు వంటివి బాగా దెబ్బతిన్నాయి. జన్మభూమి సభల వలన పంటనష్టం అంచనా బృందాలు ఫీల్డ్ విజిట్‌కు వెళ్లలేని పరిస్థితి. క్షేత్ర స్థాయి బృందంలో ఎంపీఈవో, ఏఈవో, విలేజ్ రెవెన్యూ అధికారి, గ్రామ పంచాయతీ సెక్రటరీ, మండల స్థాయిలో తహశీల్దార్, ఏవో, డివిజనల్ స్థాయిలో ఆర్డీవో, ఏడీఏలు ఉంటారు. వీరంతా ఆయా మండల, గ్రామ స్థాయిలో గ్రామసభలకు హాజరు కావాల్సి వస్తోంది. వీఆర్వోలు పంటనష్టం అంచనాలకు చాలా చోట్లకు వెళ్లలేని పరిస్థితి ఉందని సమాచారం. వ్యవసాయ శాఖ డివిజనల్ అధికారులు కూడా సమయం కావాలని అడుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జిల్లా కేంద్రానికి ఎప్పటికప్పుడు అందించాల్సిన పంటనష్టం అంచనాలు రాని పరిస్థితి నెలకొంది. కందుకూరు నియోజకవర్గం నుంచి మూడు రోజులుగా పంట నష్టం అంచనాలు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి రాలేదు. వీఆర్వోలు గ్రామసభలకు హాజరుకావాల్సి ఉండటంతో క్షేత్రస్థాయి పంటనష్టం అంచనా బృందం ఏం చేయలేని దుస్థితి నెలకొంది. పంటనష్టం అంచనా వేయాలంటే తప్పని సరిగా విలేజ్ రెవెన్యూ అధికారి ఉండాలి. వీఆర్వో లేకుండా పంటనష్టం అంచనా వేయడం కష్టం. ఇలాంటి పరిస్థితుల్లో బృంద సభ్యులైన ఎంపీఈవోలు అందుబాటులో ఉన్నా పంట నష్టం అంచనా వేయలేని పరిస్థితి ప్రస్తుతం కొనసాగుతోంది. జన్మభూమి సభలు ముగిశాక కొన్ని మండలాల నుంచి పంట నష్టం అంచనాల సమాచారం అరకొరగా జిల్లా కేంద్రానికి వస్తోంది. దీంతో పూర్తి స్థాయి పంటనష్టం అంచనాలు ఇప్పట్లో పూర్తయ్యేలా కనిపించడం లేదు. మొత్తం పంటనష్టం అంచనాలు పూర్తయ్యే సరికి ఇంకా పది రోజుల వరకు పట్టే అవకాశం ఉందని వ్యవసాయశాఖ చెబుతోంది.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌లో జిల్లాకు 9 బహుమతులు

ఒంగోలు: నెల్లూరులో ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌లో ప్రకాశం జిల్లా నుంచి 9 ప్రదర్శనలు బహుమతులు గెలుచుకున్నాయని జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 18 ప్రదర్శితాలను రాష్ట్ర పోటీలకు పంపామన్నారు. వాటిలో 9 ఉత్తమమైనవిగా ఎంపికై ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు సికింద్రాబాద్‌లోని సెయింట్ పాట్రిక్ ఉన్నత పాఠశాలలో జరిగే దక్షిణ భారత రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు అర్హత సాధించాయన్నారు.

ఎంపికైనవి ఇవే:
నాచురల్ వాటర్ ఫిల్టర్-యు.వెంకట సాయి కుసుమ (ఒంగోలు శివాని), స్వయంశుభ్ర మూత్రశాల-కొనగానివారిపాలెం జెడ్పీహెచ్ఎస్, బహుళ ప్రయోజనాల వ్యవసాయ యంత్రం-ఈదుమూడి జెడ్పీ హైస్కూలు, టర్బోపాట్-వేములకోట జెడ్పీహెచ్ఎస్, రివర్ క్లీనర్ షిప్-ఎంఎస్.మీర్‌జాన్ (టీచర్స్ విభాగం), ఆల్కహాల్ డిటెక్టర్ 4 స్టెప్ వెహికల్ సిస్టం- కామేపల్లి జెడ్పీహెచ్ఎస్, డిటెక్షన్ ఆఫ్ డ్రైవర్స్‌ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ వెహికల్స్- ఎన్.నాగేశ్వరరావు, ఇసుకదర్శి జెడ్పీ హెచ్ఎస్ (టీచర్స్ విభాగం), ఆటోమేటిక్ రిగ్గింగ్ లెస్ ఓటింగ్ మెషీన్-ఇసుకదర్శి జెడ్పీహెచ్ఎస్, ఈజీ లెర్నింగ్ ఆఫ్ మాథమేటిక్స్ (మేదరమెట్ల జెడ్పీ హెచ్ఎస్) ఉన్నాయి.

మత్స్యకారులకు సీఎం క్షమాపణ చెప్పాలి

సాంప్రదాయ మత్స్యకార కులాల సంఘాల సమాఖ్య నాయకులు

ఒంగోలు టౌన్: రాష్ట్రంలోని మత్స్యకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకార కులాల సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, కన్వీనర్ గొల్లపోతు గోవర్ధనరావు డిమాండ్ చేశారు. విశాఖపట్నంలో మత్స్యకారులను అవమానిస్తూ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేరుస్తానంటూ చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా ఇంత వరకు ఆ హామీ కార్యరూపం దాల్చలేదన్నారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ విశాఖపట్నంలో దీక్షలు నిర్వహిస్తున్నారని, జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం వచ్చిన ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు మత్స్యకార ప్రతినిధులు వెళితే 'తొక్క తీస్తాను.. ఖబడ్దార్. మత్స్యకార గ్రామాల్లో రోడ్డు కూడా వేయను. ఏమి చేసుకుంటారో చేసుకోండని' హెచ్చరించడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. అధికార, ప్రతిపక్షాలు, అభివృద్ధి చెందిన కులాలు, మతాలవారు బంద్‌లు, ధర్నాలు చేయవచ్చని, మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయమని ధర్నాలు, ఆందోళనలు చేయకూడదా, ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. మత్స్యకారులను చిన్నచూపు చూస్తున్న ముఖ్యమంత్రికి భవిష్యత్‌లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని వారు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో అగ్నికుల క్షత్రియ జిల్లా అధ్యక్షుడు చాపల రమణయ్య, న్యాయవాది నాయుడు ఈశ్వరరావు, మత్స్యకార సంఘాల నాయకులు డీ వెంకటేశ్వర్లు, గొల్లపోతు ఏడుకొండలు, సీహెచ్ నాగరాజు, కే బ్రహ్మయ్య, కే నాగబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సాంప్రదాయ మత్స్యకార కులాల సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు

దళిత, బహుజనులు ఏకంకావాలి

మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్

ఒంగోలు సబర్బన్: రాష్ట్రంలో దళిత, బహుజనులు ఏకం కావాల్సిన అవసరం ఉందని మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ పిలుపునిచ్చారు. ఒంగోలు వచ్చిన ఆయన స్థానిక ప్రెస్ క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దేశంలో 25 రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు రాజ్యాధికారాన్ని అనుభవించారని కేవలం నాలుగు రాష్ట్రాల్లో మాత్రమే దళిత, బహుజనులు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారన్నారు. ఆ నాలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటన్నారు. కేవలం ఆరు శాతం ఉండే రెండు కులాలు మాత్రమే రాజ్యాధికారాన్ని అనుభవించటం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారటీలకు చిగ్గుచేటన్నారు. సామాజిక దృక్పథంతో వ్యక్తులు ముందుకు రావాలని పేర్కొన్నారు. దళితులపై దాడులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని, ప్రతిఘటించాల్సిన అవసరం ఆసన్నమైందని పేర్కొన్నారు. అణగారిన వర్గాలు ఏకం కావాలన్నారు. సమావేశంలో దళిత నాయకులు విజయేంద్ర బహుజన, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

కాకర్ల (అర్ధవీడు): ప్రముఖ వాగ్గేయ కారుడు, కాకర్ల పూర్వీకుడైన శ్రీ త్యాగరాజ స్వామి వారి 171వ ఆరాధనోత్సవాలు శనివారం కాకర్లలోని శ్రీ త్యాగరాజ స్వామి పీఠంలో ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఎస్వీ నాదస్వర పాఠశాల, శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళాశాల వారు త్యాగరాజ స్వామి 171వ పుష్యబహుళ పంచమి ఆరాధనోత్సవాల సందర్భంగా పంచరత్న కృతులు, బృందగానం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సాయంత్రం నుంచి నాదస్వర కచేరి, త్యాగరాజ స్వామి రచించి ఆలపించిన పంచరత్న కృతులను ఆలపించారు.

కార్యక్రమంలో త్యాగరాజ స్వామి పీఠం ట్రస్టు సభ్యులు, సౌమిత్రి, పశుసంవర్ధకశాఖ కంభం సహాయ సంచాలకులు డాక్టర్ ఓ నరసింహారావు, నాదస్వర పాఠశాల ప్రిన్సిపాల ఈశ్వరయ్య, కాకర్ల గ్రామస్తులు, కంభం, బేస్తవారిపేట మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


ఎస్వి నాదస్వర పాఠశాల వారి కచేరి

మంత్రి శిద్దాని కలిసిన బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్

ఒంగోలు: రాష్ట్ర బయోడైవర్సిటీ చైర్మన్ ఎస్‌బీఎల్ మిశ్రా శనివారం రాష్ట్ర పర్యావరణ, అటవీశాస్త్ర సాంకేతిక శాఖామంత్రి శిద్దా రాఘవరావును మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 2002లో జాతీయ బయోడైవర్సిటీ చట్టం వచ్చిందని, రాష్ట్ర వ్యాప్తంగా 4500 యాజమాన్య కమిటీలు ఏర్పాటు చేశారన్నారు. ఇందులో వ్యవసాయం, ఉద్యానవనంపై ఆసక్తి ఉన్నవారు బయో సైన్స్ చదివినవారు, శాస్త్రవేత్తలు భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. అరుదైన వృక్షసంపదను కాపాడడం, ఔషధ మొక్కలను రక్షించడం, పెంచేందుకు ప్రోత్సహించడం తోపాటు మానవాళికి అవి ఎలా ఉపయోగపడతాయో కూడా ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించేందుకు బోర్డు కృషి చేస్తుందని చైర్మన్ మిశ్రా మంత్రి శిద్దా రాఘవరావుకు వివరించారు. కార్యకలాపాలను వేగవంతం చేసి బోర్డు లక్ష్యాలను అధిగమించి మంచి పేరు తెచ్చుకోవాలంటూ మిశ్రాకు మంత్రి శిద్దా సూచించారు.


మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ ఎస్‌బీఎల్ మిశ్రా

పేస్‌లో క్రీడాసందడి

ఒంగోలు: స్థానిక పేస్‌గ్లోబల్ స్కూలులో ఆటల పండుగ ఘనంగా నిర్వహించారు. పోటీలను పేస్ విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ దిగ్విజయ్ వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, భరద్వాజ్, రామకృష్ణ, నరేంద్ర, సమంత పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు కల్చరల్: నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణను శనివారం స్థానిక పంచముఖాంజనేయస్వామి ఆలయంలో నిర్వహించారు. స్వాతి గ్రానైట్ అధినేత గూడ రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మైనంపాటి నరసింహారావు, టీవీఎస్ శర్మ, వీరేపల్లి కోటిరెడ్డి, కె. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

ఒంగోలు సెంట్రల్: యాదవ యువకుడిపై దాడి చేసిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బొట్ల రామారావు డిమాండ్ చేశారు. స్థానిక యాదవ జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బొర్రా ప్రభాకర్ అనే వ్యక్తిపై ఉలవపాడు ఎస్సై రమణయ్య అకారణంగా సివిల్ వివాదంలో పిలిపించి ఇష్టారీతిన కొట్టాడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడన్నారు. యాదవ జేఏసీ కన్వీనర్ మిరియం శ్రీను, తానికొండ సురేష్, కొట్టుబోయిన కోటి, మల్లవరపు లక్ష్మి పాల్గొన్నారు.

త్యాగయ్యకు ఘన నివాళి



ఒంగోలు కల్చరల్: త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం లలిత కళ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక కేశవస్వామిపేటలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంగీత ప్రపంచానికి త్యాగరాజస్వామి చేసిన సేవలను వక్తలు శ్లాఘించారు. లలిత కళ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, కుర్రా ప్రసాద్, కనమాల రాఘవులు, వంకాయల సత్యం పాల్గొన్నారు. త్యాగయ్య చిత్రపటంతో నగరంలో నగరోత్సవం నిర్వహించారు. పి. రాంబాబు కార్యక్రమానికి ఆధ్వర్యం వహించారు. కర్నాటక సంగీతానికి త్యాగయ్య చేసిన సేవను వక్తలు స్మరించారు. స్వర రాగ సుధ ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. సుబ్బలక్ష్మి, శివకుమారి పాల్గొన్నారు. డాక్టర్ పోలవరపు ఫణిధర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కెవి రమణ పర్యవేక్షించారు.

నిధులైనా కేటాయించాలి.. ఒత్తిడైనా ఆపాలి

- లేకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతాం
- జన్మభూమిపై అంగన్‌వాడీ యూనియన్ హెచ్చరిక

ఒంగోలు టౌన్: జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో సీమంతాలు, అన్నప్రాసన, న్యూట్రిషన్ స్టాల్స్‌కు సంబంధించి ఒక్కరూపాయి కూడా ఇవ్వకుండా అంగన్‌వాడీలపై ఒత్తిడి చేయడంపై ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ ఒక ప్రకటనలో విమర్శించారు. జన్మభూమి – మాఊరు కార్యక్రమాన్ని పండుగలా చేయమని చెబుతూ ప్రభుత్వం ప్రతి జిల్లాకు కోటి యాభై లక్షల రూపాయలు విడుదల చేసిందన్నారు. అంగన్‌వాడీలకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా సీమంతాలు, అన్నప్రాసన, న్యూట్రిషన్ స్టాల్స్ పెట్టాలంటూ అధికారులు ఒత్తిడి చేయడం సరికాదన్నారు. అంగన్‌వాడీలకు రెండు నెలల నుంచి జీతాలు లేకపోవడం, రెండేళ్ల నుంచి టీఏ బిల్లులు చెల్లించకపోవడం, ఆరు నెలల నుంచి అన్న అమృతహస్తం పథకానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం, నెలల తరబడి అద్దెలు చెల్లించకపోవడంతో అంగన్‌వాడీలు అప్పులు తెచ్చి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇలాంటి తరుణంలో జన్మభూమి – మాఊరు కార్యక్రమం పేరుతో అంగన్‌వాడీలపై అదనపు భారాలు మోపడం సరికాదన్నారు. నిధులైనా కేటాయించాలి లేకుంటే ఒత్తిడైనా తగ్గించాలని, ఈ రెండు చేయకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఈదర అన్నపూర్ణ హెచ్చరించారు.

ఎస్పీకి అభినందనలు

ఒంగోలు క్రైం: ఒంగోలు సుపరిపాలన వేదిక సభ్యులు జిల్లా ఎస్పీ బి.సత్య ఏసుబాబును శనివారం కలిసి అభినందించారు. జిల్లాలో సంచలనం సృష్టించిన గుర్రం ప్రణవ్ కిడ్నాప్ కేసును త్వరితగతిన ఛేదించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. సుపరిపాలన వేదిక సభ్యులు టి.గోపాల్‌రెడ్డి, సుంకర సాయిబాబా, తోట రామచంద్రరావుతో పాటు పలువురు కలిసి ప్రత్యేకంగా అభినందించారు. బాలుడు కిడ్నాప్‌కు గురైన 7 గంటల్లోనే సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించినందుకు అభినందనలు తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో మాగులూరి నాగేశ్వరారావు, దేవకుమారి, డి.సుబ్బారావు, మహంకాళి వెంకటశేషయ్య ఉన్నారు.



ఎస్పీని కలిసి అభినందిస్తున్న వేదిక సభ్యులు

గౌతమి ఈ టెక్నో విద్యార్థుల ర్యాలీ

ఒంగోలు: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా స్థానిక గౌతమి ఈ టెక్నో స్కూలు విద్యార్థులు శనివారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పర్వతరెడ్డి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఈ క్రమంలో రోడ్డుపై ఎలా నడుచుకోవాలనే దానిపై ప్రతి ఒక్కరికీ అవగాహన తప్పనిసరన్నారు. అదే విధంగా చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వడం తల్లిదండ్రులు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న గౌతమి ఈ టెక్నో విద్యార్థులు

యోగాతో ఒత్తిడి దూరం

ఒంగోలు: ఒత్తిడి నియంత్రణకు యోగా ఒక ముఖ్య ఔషధమని పతంజలి యోగ భారత్ స్వాభిమాన్ అధ్యక్షుడు జి.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక వెంగముక్కలపాలెంలోని క్విస్ కాలేజీ విద్యార్థులకు శనివారం ఒత్తిడి నియంత్రణ, ఆరోగ్యపు అలవాట్లు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యోగా ద్వారా ఆరోగ్యం, చక్కని ఆలోచనాశక్తి, సరైన నిర్ణయాధికారం కలిగి ఉంటారన్నారు. క్విస్ సెట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిలారి వీరాస్వామి, ఎన్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఒత్తిడి నియంత్రణపై శిక్షణ ఇస్తున్న జి.బాలసుబ్రహ్మణ్యం

16న రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు

కొత్తపట్నం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 16న రాష్ట్రస్థాయి నాటుబండి ఎండ్ల రాధాడి ప్రదర్శన నిర్వహించనున్నట్లు మాజీ జెడ్పీటీసీ మేడా సుబ్బారావు తెలిపారు. పోటీలు 16వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో గెలిచిన వారికి ప్రథమ బహుమతి రూ.50 వేలు, ద్వితీయ బహుమతి రూ.25 వేలు, తృతీయ బహుమతి రూ.12,500, నాల్గవ బహుమతి రూ.5 వేలు అందజేస్తామన్నారు. పూర్తి వివరాలకు సుబ్బారావు 9948124772, 9491511693 నంబర్లను సంప్రదించాలని కోరారు.

14న జిల్లాస్థాయి పాటలు, ఏకపాత్రాభినయ పోటీలు

కొత్తపట్నం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 14న పాటలు, పౌరాణిక ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. పోటీలు స్థానిక కళా మందిరం దగ్గర సాయంత్రం 2 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో మొదటి బహుమతి రూ.5వేలు, ద్వితీయ రూ. 3వేలు, తృతీయ రూ.2వేలు, నాల్గవ బహుమతి వెయ్యి రూపాయలు అందజేస్తామన్నారు. పూర్తి వివరాలకు 8143803415,9550497275, 7207602172 నంబర్లను సంప్రదించాలని కోరారు.

గ్రామపాలనపై అవగాహన

ఒంగోలు కల్చరల్: జన్మభూమి– మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా శనివారం స్థానిక సీఎస్ఆర్ శర్మ కళాశాలలో విద్యార్థులకు గ్రామపాలన, పంచాయతీ వ్యవస్థ, మౌలిక వసతులు వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ మొలకలపల్లి శ్రీనివాసరావు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అసిస్టెంట్ ఎం వెంకట సుబ్బయ్య శాస్త్రి , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ టూర్‌కు పేస్ విద్యార్థులు

ఒంగోలు: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ట్రిపుల్ ఈ విద్యార్థులు శనివారం ఇండస్ట్రియల్‌టూర్‌కు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ టూర్‌లో విద్యార్థులు బొగ్గుద్వారా, నీటిద్వారా కరెంటు ఉత్పత్తి ఎలా అవుతుంది, పవర్‌స్టేషన్‌లో ఉపయోగించే వివిధ పరికరాలు, వాటి వినియోగం, నిల్వచేసే సామర్థ్యం, తయారీవిధానం, టర్బైన్ల ద్వారా విద్యుత్ ఎలా ఉత్పత్తి అవుతుందో తెలుసుకుంటారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసన్, ట్రిపుల్ ఈ విభాగాధిపతి కె.రమేష్‌బాబు పాల్గొన్నారు.

బ్రిలియంట్‌లో జీఎస్‌టీపై అవగాహన సదస్సు

ఒంగోలు: స్థానిక అంజయ్యరోడ్డులోని బ్రిలియంట్ కంప్యూటర్స్‌లో జీఎస్‌టీపై చార్టర్డ్ అకౌంటెంట్ రాహుల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారానికి సంబంధించి ఫైనాన్స్, అకౌంట్స్, టాక్సేషన్ అనేవి చాలా ముఖ్యమన్నారు. జీఎస్‌టీ విధి విధానాలు, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్, కాంపోజీషన్ స్కీమ్, నెలవారీ పద్ధులు గురించి వివరించారు. బ్రిలియంట్ అధినేత డాక్టర్ షేక్ న్యామతుల్లాబాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నిరసన

ఒంగోలు టౌన్: భీమా – కారెగావ్‌లో జరిగిన హింసకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కేవీపీఎస్ నగర శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మజుందార్ మాట్లాడుతూ భీమా – కారెగావ్ ఘటన వెనుక బీజేపీ హస్తం ఉందన్నారు. మతతత్వ రాజ్యస్థాపన కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బీ రఘురాం మాట్లాడుతూ బీజేపీ, టీడీపీలు అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్‌కుమార్, కేవీపీఎస్ నగర కార్యదర్శి అత్తంటి శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ కన్వీనర్ కొప్పోలు సుబ్బారావు, ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ వినోద్, సీహెచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపీ గుప్తాకు ఘన నివాళి

ఒంగోలు: మాజీ ఎన్ఎఫ్‌టీఈ సెక్రటరీ జనరల్ ఓపీగుప్తా 5వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం స్థానిక బీఎస్‌ఎన్‌ఎల్ జిల్లా కార్యాలయం వద్ద నిర్వహించారు. దిరిశాల వెంకయ్య, జె.శ్యామలాదేవిలు పూలమాలవేసి నివాళులర్పించారు. సభకు జిల్లా అధ్యక్షుడు ఎస్.కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కె.అంజయ్య పాల్గొన్నారు. జి.హరిబాబు, కోయి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి జీవీ సురేష్‌కుమార్ నివాళులర్పించారు.

What is balanced chemical equation?



A.V. Sudhakar
Subject Expert,
DNR ZP Boys High School,
Podalakur, Nellore

CHEMICAL REACTIONS AND EQUATIONS

Study Plan: Chemical Reactions and Equations is one of the most important chapter in tenth class. There is a chance of asking one '4' marks question, one '2' marks question and some bits from this chapter in the public exam. Student need to develop complete understanding important topics in this chapter.

Important topics in this chapter:

Types of equation - Balanced chemical equation. Types of chemical reactions - Examples, Oxidation - Reduction - Redox reactions, corrosion, Rancidity prevention of corrosion and Rancidity, Electrolysis.

Key Points

1. **Reactants:** The substances which undergo chemical change in the reaction are called reactants.
2. **Products:** The new substances formed in a chemical reaction are called products.
3. **Chemical Equation:** Describing a chemical reaction using least possible words or symbols is called a chemical equation.
4. **Balanced reaction:** A chemical equation in which the number of atoms of different elements on the reactants side are same as these on product side is called balanced reaction.
5. **Exothermic reaction:** Reaction in which heat energy is liberated by the reactants is called exothermic reactions.
6. **Endothermic reaction:** Reaction in which heat energy is absorbed by the reactions is called endothermic reaction.
7. **Chemical Combination:** Those reactions in which two or more substances combine to form a single substances are called combination reaction.
8. **Chemical Decomposition:** Those reactions in which a compound splits up into two or more simple substances are known as decomposition reactions.
9. **Chemical displacement:** Those reactions in which one element takes the place of another element in a compound are known as displacement reaction.
10. **Chemical double displacement:** Those reactions in which two compounds react by an exchange of ions to form two new compounds are called double displacement reaction.
11. **Oxidation:** The reaction in which the addition of Oxygen to a substance(or) removal of hydrogen is called oxidation.
12. **Reduction:** The reaction in which addition of hydrogen (or) removal of oxygen is called reduction.
13. **Corrosion:** If metals are exposed to moisture acids etc they tarnish due to the formation of respective metal oxide on their surface. This process is called corrosion.
14. **Rancidity:** Oxidizing food materials and losing their smell and taste is called rancidity.
15. **Antioxidants:** The substances which prevent oxidation of food is called Antioxidants

IMPORTANT QUESTIONS

1. What is balanced chemical equation? Why should chemical equations be balanced.

A. A Chemical Equation is said to be balanced, when the number of atoms of each element is same on both reactants side and product side. Chemical equations should be balanced to satisfy law of conservation of mass which says that mass is conserved during a chemical reactions.

2. Write the balanced chemical equation for the following and identify type of reaction in each case.

a) $\text{Calcium hydroxide}_{(aq)} + \text{Nitric acid}_{(aq)} \rightarrow \text{Water}_{(\ell)} + \text{Calcium nitrate}_{(aq)}$

A. $Ca(OH)_{2(aq)} + 2HNO_{3(aq)} \rightarrow 2H_2O_{(\ell)} + Ca(NO_3)_{2(aq)}$

Double displacement reaction.

b) $\text{Magnesium}_{(s)} + \text{Iodine}_{(g)} \rightarrow \text{Magnesium Iodide}_{(s)}$

A. $Mg_{(s)} + I_{2(g)} \longrightarrow MgI_{2(s)}$

Chemical combination Reaction.

c) $\text{Magnesium}_{(s)} + \text{Hydrochloric acid}_{(aq)} \longrightarrow \text{Magnesium Chloride}_{(aq)} + \text{Hydrogen}_{(g)}$

A. $Mg_{(s)} + 2HCl_{(aq)} \rightarrow MgCl_{2(aq)} + H_{2(g)}\uparrow$

Chemical displacement Reaction

d) $\text{Zinc}_{(s)} + \text{Calcium Chloride}_{(aq)} \longrightarrow \text{Zinc chloride}_{(aq)} + \text{Calcium}_{(s)}$

$Zn_{(s)} + CaCl_{(ag)} \longrightarrow ZnCl_{2(aq)} + Ca_{(s)}$

Chemical displacement Reaction

3. What do you mean by corrosion? How can you pervert it ?

A. **Corrosion:** When some metals are exposed to moisture, acids etc. They tarnish due to the formation of respective metal oxide on their surface this process is called corrosion.

Ex: i) The black coating on silver.

ii) Green coating on copper.

Corrosion can be prevented or atleast minimized by shielding the metal surface from oxygen and moisture.

It can be prevented by painting, oiling, greasing galvanizing, chrome plating (or) making alloys.



4. Explain Rancidity.

A. When food materials containing fats or oils are exposed to air for long time, it gives bad odour. This phenomenon is called rancidity. Rancidity is an oxidation reaction. Hence Rancidity can be prevented by adding antioxidants like vitamin 'C' and Vitamin E. Keeping food in air tight containers helps to slow down oxidation process.

5. Name the reactions taking place in the presence of Sunlight.

A. Decomposition reaction occurs in presence of sunlight and such reactions are called photochemical reactions.

Ex:

1. $2AgBr \xrightarrow{\text{Sunlight}} 2Ag_{(s)} + Br_{2(g)}$
2. $H_{2(g)} + Cl_{2(g)} \xrightarrow{\text{Sunlight}} 2HCl$
3. $6CO_2 + 6H_2O \xrightarrow{\text{Sunlight}} C_6H_{12}O_6 + 6O_2$

6. Give two examples for oxidation - reduction reaction. The reaction in which both oxidation and reduction takes place is called oxidation - reduction (or) redox reactions. If one reactant gets oxidized the other gets reduced.

A. 1. $MnO_2 + 4HCl \rightarrow MnCl_2 + 2H_2O + Cl_2$ Here manganese is reduced. Hydrogen is Oxidize.

2. $Fe_2O_3 + Al \longrightarrow Al_2O_3 + 2Fe$ Here Ferrous is reduced Aluminum is Oxidize.

7. What is Galvanizing?

A. Galvanizing is a method of protecting iron from rusting by coating them a thin layer of zinc.

8. What is an alloy ? Give one example.

A. A metallic substance made by mixing and fusing two or more metals or a metal and a non metal to obtain desirable qualities as hardness lightness and strength is known as alloy.

Ex: Brass, Bronze and Steal.

9. What do you mean by precipitation reaction.

A. The reaction in which an insoluble solid called precipitate is formed that separate from the solution is called a precipitate reaction

Ex. Sodium sulphate reacts with barium chloride to give white precipitate barium sulphte and sodiumchloride.

$$Na_2SO_4 + BaCl_2 \rightarrow BaSO_4 \downarrow + 2NaCl$$


(Precipitate)

10. What are antioxidants?

A. The substances which prevent oxidation are called antioxidants.

11. Draw the diagram of Electrolysis of water and table the parts.

A.



Bits

1. The decomposition of vegetables into compost in an example of ______ reaction *(Oxidation (or) Fermentation)*
2. The chemical reactions in which energy is absorbed to form a new compound is called _____ *(Endothermic reaction)*
3. The reaction $2N_2O \rightarrow 2N_2 + O_2$ is an example for______reaction. *(Decomposition)*
4. The reaction $Ca + 2H_2O \rightarrow Ca(OH)_2 + H_2$ is an example for ___reaction. *(displacement)*
5. Chemical formula for rust is ________ $(FeO_3.XH_2O)$
6. Flush bags of chips with ____ gas to prevent the chips from getting oxidized. (Nitrogen)
7. Match the following.
   1. Double displacement reaction
   2. Displacement reaction
   3. Decomposition reaction
   4. Combination reaction
   5. Redox reaction

   a) $CaCO_3 \xrightarrow{\text{heat}} Cao + CO_2$
   b) $Fe + CuSO_4 \rightarrow FeSO_4 + Cu$
   c) $NaCl + AgNO_3 \rightarrow AgCl + NaNO_3$
   d) $2PbO + C \rightarrow 2Pb + CO_2$
   e) $H_2 + I_2 \rightarrow 2HI$

A: 1-c; 2-b; 3-a; 4-e; 5-d

ప్రకాశం | ఆదివారం | జనవరి | 7 | 2018 సాక్షి

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

Model Questions

BANK
POs, Clerks
Banking Awareness Special

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982

2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above

3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru

4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri

5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made

6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India

7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above

8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company

9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years

10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching

11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above

12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above

13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d

14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above

15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank

16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic

17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days

18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971

19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax

20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA

22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above

23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF

25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above

26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru

27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above

28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can now be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper

29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true

30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above

31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true

32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits

33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI

34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years

35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC

36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year

37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya

38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996

39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పనిసరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L

MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY


పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

12న డబుల్స్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

మేదరమెట్ల: స్థానిక విజన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ మేదరమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి డబుల్స్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు 12వ తేదీ సాయంత్రం 4గంటల లోపు రూ.150 ఎంట్రీ ఫీజు చెలించి తమ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. ప్రథమ బహుమతిగా రూ.7,116, ద్వితీయ రూ.5,116, తృతీయ రూ.3,116, చతుర్ధ బహుమతిగా రూ.1,116 అందచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇతర వివరాలకు 9849070695, 8978409120 నంబర్లను సంప్రదించాలన్నారు.

17వేల యూనిట్లు గ్రౌండింగ్ చేయాలి

–11న జరగనున్న మెగా మేళాకు సిద్ధం చేయాలని ఆదేశించిన జేసీ

ఒంగోలు టౌన్: జిల్లాలో 2016–2017, 2017–2018 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 17వేల 676 యూనిట్లను ఈ నెల 11వ తేదీ జరగనున్న మెగా మేళాలో గ్రౌండింగ్ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి బ్యాంకర్లను ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక సీపీఓ కాన్ఫరెన్స్ హాలులో మెగా గ్రౌండింగ్ మేళాకు సంబంధించి బ్యాంకర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న ఐదో విడత జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన 11వ తేదీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్లకు సంబంధించి గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో పెండింగ్‌లో ఉన్న యూనిట్లన్నీ గ్రౌండింగ్ చేయాల్సి ఉందన్నారు. యూనిట్ల గ్రౌండింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. బ్యాంకులకు కేటాయించిన యూనిట్ల లక్ష్యాలను అధిగమించేందుకు ప్రతి బ్యాంకరు కృషి చేయాలని కోరారు. బ్యాంకర్ల వారీగా కేటాయించిన యూనిట్ల గురించి సమీక్షించారు. యూనిట్ల గ్రౌండింగ్‌పై ఆదివారం మరోసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. యూనిట్ల గ్రౌండింగ్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత బ్యాంకర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జయరామ్, బీసీ కార్పొరేషన్ ఈడీ నాగేశ్వరరావు, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ సిరాజుల్లా, ఎల్‌డీఎం వెంకటేశ్వరరావు హాజరయ్యారు

నేషనల్ ఫెన్సింగ్‌కు జిల్లా క్రీడాకారులు

ఒంగోలు:

ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు కర్ణాటకలోని బెంగళూరు కోరమంగళ ఇండోర్ స్టేడియంలో జరగనున్న 25వ జాతీయస్థాయి జూనియర్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లానుంచి నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈప్పి విభాగంలో కె.హిమశ్రీ, పి.రోహిత్‌కుమార్‌రెడ్డి, ఫాయి ల్ విభాగంలో జి.కార్తికేయ, టి.వి సాయికార్తీక్‌లు ఎంపిక కాగా వీరిని ప్రకాశం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలిశెట్టి నాగేశ్వరరావు, వి.నాగేశ్వరరావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ కన్వీనర్ కుర్రా భాస్కరరావు అభినందించారు.

సూపర్ మచ్చి..!

- కొత్త ఏడాది ఆరంభంలో మత్స్య సిరులు
- చీరాల మత్స్యకారులకు భారీగా చిక్కిన చేపలు

చీరాల టౌన్: గత ఏడాది కష్టాలు.. నష్టాలే మిగిలాయి మత్స్యకారులకు. అయితే కొత్త ఏడాదిలో వారి పూజలు ఫలించాయి.. ప్రార్థనలకు జవాబు లభించింది. అందుకే కుప్పలు తెప్పలుగా వలలో చేపలు పడుతుండటంతో మత్స్యకారుల ఆనందం రెట్టింపవుతోంది. శుక్రవారం ఉదయం గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి రాత్రి సముద్రంలో చేపల వేటకు వెళ్లిన వాడరేవు మత్స్యకారులు శనివారం ఉదయం భారీ లాభాలతో ఒడ్డుకు వచ్చారు. దీంతో ఉదయం వాడరేవు తీరం అంతా కొనుగోలుదారులు.. అమ్మకందారులతో కిక్కిరిసింది.

చీరాల వాడరేవు నుంచి మత్స్యకారులు నిజాంపట్నం, కొత్తపట్నం, నెల్లూరు వంటి ప్రాంతాలకు వేటకు వెళ్లగా పారలు, టేకు చేపలు, వంజరం, పండుగప్ప, తోక చేపలు, గురకలు, ముక్కుసూనా చేపలు లభించాయి. స్థానికంగా కొన్నింటిని విక్రయించారు. మిగిలిన పెద్ద చేపలు, వంజరం, పండుగప్ప, ముక్కుసూనా చేపలను చెన్నై, కోల్‌కతా, మైసూరు, బెంగళూరు, హైదరాబాద్ ప్రాంతాలకు ఎగుమతి చేశారు. నూతన సంవత్సరం మొదటి వారంలోనే గంగమ్మ తల్లి కరుణించి అధిక మొత్తంలో మత్స్య సంపద లభించడంతో ఆనందంగా ఉన్నామన్నారు.


లభ్యమైన పండుగప్ప చేపలు


తీరంలో రాసులు పోసిన తోకచేపలు


మత్స్యకారుల వలకు అధికంగా లభించిన టేకు చేపలు

ఉత్సాహంగా బీఆర్ ఒలింపియాడ్ స్పోర్ట్స్ మీట్

ఒంగోలు: బీఆర్ ఒలింపియాడ్ విద్యార్థుల క్రీడా దినోత్సవం శనివారం స్థానిక ఏబీఎం డిగ్రీ కాలేజీ ఆవరణలో ఉత్సాహంగా సాగింది. ఈ స్పోర్ట్సు మీట్‌ను బీఆర్ స్కూల్స్ చైర్మన్ ఉన్నం భాస్కరరావు క్రీడాజ్యోతి వెలిగించి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ క్రీడల ప్రాముఖ్యతను విద్యార్థులు, తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. చదువుతోపాటు క్రీడలు కూడా ఉంటే విద్యార్థి మరింత మెరుగ్గా రాణిస్తారని చెప్పారు. క్రీడల వల్ల విద్యార్థుల మేధోసంపత్తి పెరుగుతుందని, క్రమశిక్షణ కూడా అలవడుతుందన్నారు. బీఆర్ స్కూల్స్ డీన్ సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వల్ల మానసిక ప్రశాంతతోపాటు మంచి ఆరోగ్యం కూడా లభిస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచం చదువుల వల్ల విద్యార్థులపై ఒత్తిడి ఉందని, ఆ ఒత్తిడికి విద్యార్థులు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో బీఆర్ గ్రూపు విద్యా సంస్థలలో రెండు రోజులకు ఒకసారి ప్రతి క్లాస్‌కు ఆటలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల వల్ల విద్యార్థులు సొంతంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం వస్తుందన్నారు. ఏకాగ్రత, మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. విద్యార్థులకు క్రికెట్, వాలీబాల్, టెన్నికాయిట్, లాంగ్‌జంప్, ఖోఖో, రన్నింగ్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ ,త్రోయింగ్ బాల్ మొదలైన ఆటలను నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు. కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందించారు.


క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న భాస్కరరావు

తెలుగు భాష ఓ పుష్పక విమానం

- ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

ఒంగోలు కల్చరల్: రాజకీయంగా రాష్ట్రాలు వేరైనా అ,ఆలు వేరు కాలేదని, తెలుగు భాష శాశ్వతమైనదని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. ప్రకాశంజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక తాతా కల్యాణ మండపంలో ఏర్పాటైన సాహిత్య సభలో తెలుగు పాట ప్రస్థానం గురించి ప్రసంగించారు. తెలుగు భాష పుష్పక విమానం వంటిదని ఏ భాషా పదానికైనా తనలో చోటు కల్పించే సహృదయత తెలుగు భాష సొంతమని అభివర్ణించారు. పద్యం పుట్టకముందే పాట ఉందని పాటకు సృష్టికర్తలు జానపదులేనన్నారు. అమ్మ 9నెలలు మోసి జన్మనిస్తే నాన్న 100 ఏళ్లపాటు గుండెలపై పెట్టుకుని మోస్తాడంటూ అమ్మానాన్నల గొప్పదనాన్ని ఆయన కవిత్వీకరించారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి రచించిన జయజయ ప్రియ భారత జనయిత్రి దివ్యధాత్రి అనే పాటతోపాటు, గురజాడ అప్పారావు రచించిన దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా గేయాలకు జాతీయ గేయాలుగా మన్నన పొందే అర్హత,స్థాయి ఉన్నాయని వివరించారు. ఆర్ద్రతనే కాకుండా విప్లవాన్నికూడా కవిత్వీకరించగలగే శక్తి తెలుగు భాషకు ఉందన్నారు. గతంలో గొప్ప కవులుగా పేరొందిన వారు నేడు భౌతికంగా లేరని అయితే కాలం తనను తాను మరమ్మతు చేసుకుంటుందని పేర్కొన్నారు. వందే మాతరం శ్రీనివాస్ గురించి సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ ఈ తరం భాస్వరం స్వరం వందే మాతరం శ్రీనివాస్‌దని ప్రస్తుతించారు. తన తండ్రి సుద్దాల హనుమంతు క్యాన్సర్‌తో మృత్యు ముఖంలో ఉన్న సమయంలో తాను ఆయనపై రాసిన స్మృతి గీతాన్ని అశోక్ తేజ కరుణ రసాత్మకంగా పాడి వినిపించారు. గాయక కవి అశోక్ తేజను జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు బి. హనుమారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి, ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు ఘనంగా సన్మానించారు. జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి పొన్నూరు వెంకట శ్రీనివాసులు, కోశాధికారి వై. కొండారెడ్డి, సభ్యులు పర్యవేక్షించారు. పెద్దసంఖ్య లో సాహిత్యాభిమానులు హాజరయ్యారు. కార్యక్రమాల్లో భా గంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు తెలుగు భాషోద్యమ సారధి కోట పురుషోత్తంచే సాహిత్య ప్రసంగం జరుగుతుందని జిల్లా రచయితల సంఘం నిర్వాహకులు తెలిపారు.


మాట్లాడుతున్న సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ

సంకల్పసిద్ధిరస్తు


కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు


పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన


శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు


సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్


కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

• **నీ రాక కోసం**


ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• **కేరింత**


యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• **అదిగో రాజన్న బిడ్డ**


ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతను చూస్తూ..

• **మళ్లీ రా అన్నా..**


తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• **ఆత్మీయ అభివాదం**


టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సంకల్పానికి సలాం

శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది.
ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు..
అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.


ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..


పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు


విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు


జన తోరణం..


మా దేవుడు నువ్వు..

• **జీవిత చక్రం**


కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• **చెరగని జ్ఞాపకం**


సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ



• **ఏమైంది తల్లీ**


చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• **ఆత్రుత**


శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• **నేనున్నానని**


చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• **మీకు అండగా ఉంటా..**


భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• **అధైర్యమొద్దు**


ఏద్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకముందు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.